జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :81 పేజీలు 8 వెల : 5 ఆదివారం 07 డిసెంబర్ 2025






## ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి

ఇండిగో సంక్షోభంతో ధరలు పెంచకుండా చర్యలు

పరిస్థితిపై పూర్తిస్థాయిలో చర్యలు: రామ్మోహన్ నాయుడు



విద్యావ్యవస్థ నాశనం అవుతున్నాయి

నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోం

ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

అకడమిక్ కన్సల్టెంట్ల నియామకాలపై స్టే

# యువతను దోచుకుంటున్నారు

జీవో జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

రెండో విడతగా రూ. 281.89 కోట్ల విడుదల

## ఏపీలోని పట్టణాలకు

# రూ. 281కోట్ల నిధులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు, పది లక్షల లోపు జనాభా ఉన్న (నాన్-మిలియన్ ప్లస్) నగరాలకు రెండో విడత గ్రాంట్‌గా రూ. 281.89 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. ఈ నిధుల వినియోగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది. ఈ నిధులను ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించనున్నారు. ముఖ్యంగా రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అవసరాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విడుదలైన నిధులను "టైడ్" మరియు "అన్-టైడ్" గ్రాంట్ల రూపంలో కేటాయించారు. ఈ విధానం వల్ల ప్రతి పట్టణం తమ స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులను ఖర్చు చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుంది. ఏయే పనులకు ఎంత మొత్తం కేటాయించాలనేది స్థానిక పరిస్థితులను బట్టి నిర్ణయిస్తారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా పట్టణాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ప్రభుత్వం జీవో జారీ చేయడంతో నిధుల వినియోగానికి మార్గం సుగమమైంది.






## జోగి రమేష్ అండతోనే మద్యం దందా

నకిలీ మద్యంపై సిట్ ఛార్జ్‌షీట్



## విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కృషి

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్



## శాంతిభద్రతలపై

# రాజీపడేది లేదు

- శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు
- పరకామణి దొంగతనం చిన్నది ఎలా అవుతుంది
- దానిని సెటిల్‌మెంట్ ఎలా చేస్తారు
- జగన్‌కు దేవుడన్నా లెక్కలేకుండా పోయింది
- జగన్ మూలంగా మాఫియాలు తయారయ్యారు
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు నాయుడు

భక్తులు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోనూ భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుంది. అలాంటి సున్నిత అంశాలను కూడా సెటిల్‌చేశామని తేలికగా జగన్ మాట్లాడుతున్నారు. భక్తుల ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్‌మెంట్ ఏంటని అన్నారు.



ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ జిల్లాకు

# నీరు అందిస్తాం

- కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- ప్రజలను పట్టించుకోకుండా నిరంకుశంగా కెసిఆర్ పాలన
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు
- దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం
- పేదలకు 4.50లక్షల ఇళ్లు మంజూరు చేశాం
- దేవరకొండ సభలో సిఎం రేవంత్

ఒకే విడతలో రూ.2లక్షల చొప్పన రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చోబెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు.



## తెలంగాణ భవితకు బాట

# గ్లోబల్ సమ్మిట్

- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్శించడమే లక్ష్యం
- విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచాన్ని ఆకర్శిస్తాం
- 8న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభోత్సవం
- మీడియాకు వెల్లడించిన మంత్రుల భట్టి, శ్రీధర్ బాబు

సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుందన్నారు డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ మళ్లీ ప్రారంభం అవుతుందని భట్టి చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంద న్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వారు ఈ సమ్మిట్ లో పాల్గొనవచ్చని చెప్పారు.



## హిల్ట్ పాలసీపై స్టేకు

# నిరాకరణ

హైకోర్టులో ప్రభుత్వానికి ఊరట

# శాంతిభద్రతలపై రాజీపడేది లేదు



అమరావతి: శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా మాట్లాడే తీరు అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. శనివారం అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సీఎం చంద్రబాబు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో పలు కీలక అంశాలపై మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చిట్‌చాట్ చేశారు. శ్రీవారి పరకామణి దొంగతనం వ్యవహారంపై జగన్ చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు. పరకామణి దొంగతనం చిన్న దొంగతనం అంటూ జగన్ వ్యాఖ్యలు అందరినీ

విస్తుగొలిపాయని చెప్పుకొచ్చారు. జగన్‌కు దేవుడన్నా లెక్కలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలన్నా లెక్కలేదని... ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని ధ్వజమెత్తారు. 'జగన్ తన బాబాయి వివేకా హత్యనే సెటిల్ చేసుకుందామని చూశారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూశారు.. ఇంతకంటే ఘోరం ఉంటుందా? దొంగతనాన్ని కూడా తప్పు కాదని చెప్పే వాళ్లను ఏమనాలని ఆగ్రహం చెందారు. సెంటిమెంట్ విషయాల్లో కూడా సెటిల్‌మెంట్ అంటూ వ్యాఖ్యాలా.? దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి కట్టాడు కదా...తప్పేముందని జగన్ అత్యంత అనైతికంగా వాదిస్తున్నారు. భక్తులు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోనూ భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుంది. అలాంటి సున్నిత అంశాలను కూడా సెటిల్‌చేశామని తేలికగా జగన్ మాట్లాడుతున్నారు. భక్తుల ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్‌మెంట్ ఏంటని అన్నారు. శ్రీవారి హుండీలో చోరీపై జగన్ చేసిన వ్యాఖ్యలపై అన్నివర్గాల ప్రజల్లోనూ తీవ్ర ఆవేదన కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా ఆ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారు. రూ.72 వేలు అనేది చిన్న దొంగతనమని చెబుతున్నాడు. దేవుడు హుండీలో చోరీ చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా? కోట్ల మంది భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా పరకామణి విషయంలో జగన్ ఇలాంటి వ్యాఖ్యలు ఘోర పాపం కాదా' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు. ఏమాత్రం నైతికత లేని వాళ్లే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని మండిపడ్డారు. తిరుమల పరకామణిలో రూ.70వేల చోరీకి రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధపడ్డారంటే ఇంకెంత సంపాదించి ఉంటారని ప్రశ్నించారు. తితిదేలో దోపిడీ ఏ స్థాయిలో చేశారో దీనిబట్టే అర్థమవుతోందన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. జగన్‌కు దేవుడన్నా, ఏడుకొండల వాడి భక్తుల మనోభావాలు అన్నా, ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని దుయ్యబట్టారు. చుక్క పాలు లేకుండానే నెయ్యి తయారు చేసి దేవుడి ప్రసాదానికి సరఫరా చేసిన ఘనులా వీళ్లు అని సర్వత్రా చర్చ జరుగుతోంది. గతంలో నెల్లూరు, విజయనగరం జిల్లాలు ఎంతో ప్రశాంతంగా ఉండేవి.. వైకాపా హయాంలో నెల్లూరులో కూడా చాపకింద నీరులా మాఫియాను విస్తరింపజేశారు. లేడీడాన్స్ తయారవటం

చూసి నాకే ఆశ్చర్యం కలిగింది. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ ప్రసక్తే లేదని స్పష్టం చేశా. శాంతి భద్రతలు అదుపు చేస్తున్నాం. అధికారం చేపట్టిన నాటికీ ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది. రాజధానిలో సమస్యలన్నీ పరిష్కారమై అభివృద్ధి జరుగుతుంటే రైతులు, ప్రజలు ఆనందంగా ఉన్నారు. ఇది రాజకీయంగా కొందరు తట్టుకోలేక బాధపడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన హైదరాబాద్ అభివృద్ధిని... నేటి అక్కడి పాలకులూ గుర్తిస్తున్నారు. ఆనాడు వేసిన అభివృద్ధి బీజం ఫలితంగానే కోకాపేటలో ఎకరం భూమి రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది' అని సీఎం గుర్తుచేశారు.

# ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం



దేవరకొండ: గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను పండబెట్టారని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరూ అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించింది ఇందిరమ్మ ప్రభుత్వం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ.2లక్షల చొప్పున రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చోబెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పనులు ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగింది. సొరంగంలో ప్రమాదం జరిగితే భారత రాష్ట్ర సమితి నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం' అని సీఎం అన్నారు.

తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదని

విమర్శించారు. పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. 'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షలకు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరుగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 'మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయిన.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగిందని.. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలనూ కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు సభలో పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కృషి

**ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్**

అమరావతి: విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే ధృఢ సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ పెట్టారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, అధునాతన సదుపాయాలు కల్పించి, పోషక ఆహారాన్ని, నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నారు. ఇదే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మంత్రి నారాలోకేష్ చేస్తున్న కృషికి అభినందనీయమని ప్రశంసించారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేసేలా నిర్వహిస్తున్న మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్స్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందని వ్యాఖ్యానించారు.

# ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి



న్యూఢిల్లీ: ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ల ధరలు పెంచకూడదని ఆదేశాలు ఇచ్చామని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఈ పరిస్తితి ఆధారంగా సంస్థలు ధరలు పెంచితే ఊరుకోబోమని అన్నారు. విమాన టిక్కెట్ గరిష్ఠంగా రూ.18వేలు మించొద్దని ఆదేశాలు జారీ చేశారు. టికెట్ ధరలను నాలుగు కేటగిరీలుగా మంత్రిత్వ శాఖ విభిజించారు. 500 కిలోమీటర్లకు ఒక రేటు, 500 నుంచి 1000 కిలో మీటర్లకు ఒక రేటు ఉంటుందని మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇండిగో విమానాల రద్దు, ప్రయాణికుల అవస్థలపై కేంద్రమంత్రి మాట్లాడారు. ఎఫ్‌డీటీఎల్ నిబంధనలు అందరూ పాటిస్తున్నారు. ప్రత్యేకంగా కమిటీ వేసి విచారణకు ఆదేశించాం. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం. ఇండిగో కచ్చితంగా సమాధానం చెప్పాల్సిందేనని అన్నాఉ. మా మంత్రిత్వశాఖ పూర్తి దృష్టి ప్రయాణికులపైనే ఉందన్నారు . ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించాం. రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. 24గంటల్లోగా అంటే ఆదివారం రాత్రి 8గంటల్లోపు రీఫండ్ చేయాలని ఇండిగోను ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇండిగో సంక్షోభంతో ప్రయాణికులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులందరికీ రేపటిలోగా డబ్బులు రిఫండ్ చేయాలని ఆదేశించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అంశం పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపడుతున్నామని హెచ్చరించారు. కేవలం ఇద్దరే ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ ఉండటంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చారు. డీజీసీఏ తరపున ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని ప్రస్తావించారు. దీనికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.

# జోగి రమేష్ అండతోనే మద్యం దందా

**నకిలీ మద్యంపై సిట్ ఛార్జ్‌షీట్**

విజయవాడ: వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అండతోనే ఇబ్రహీంపట్నంలో అద్దేపల్లి జనార్ద్రనావు నకిలీ మద్యం దందా మొదలుపెట్టారని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. కూటమి ప్రభుత్వంలో ఊరూరా నకిలీ మద్యం తయారవుతోందని దుష్ప్రచారం చేయడమే లక్ష్యంగా ఆయనతో ములకలచెరువులో జోగి రమేష్ నకిలీ మద్యం తయారీ కేంద్రం ఏర్పాటు చేయించారని అధికారులు గుర్తించారు. విజయవాడ నకిలీ మద్యం కేసులో సిట్ ఎనిమిది మంది నిందితులపై ఎక్సైజ్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో పలువురు వ్యక్తుల పాత్రను అధికారులు వివరించారు. నకిలీ మద్యం తయారీకి సంబంధించి ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్ధనరావు (ఎ1), ఆయన సోదరుడు జగన్మోహన్‌రావు (ఎ2) కీలక పాత్ర పోషించినట్లు సిట్ అధికారులు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించింది. చార్జిషీట్ ప్రకారం.. జనార్ధనరావు, జగన్మోహన్‌రావులు జోగి రమేష్, జోగి రాములకు రెండు మూడు నెలలకొకసారి రూ. 3–5 లక్షలు అందించేవారని, కొన్నిసార్లు జనార్ధనరావు నేరుగా నగదు అందించారని దర్యాప్తులో అధికారులు గుర్తించారు. 2006?2019 మధ్య జోగి రమేష్, జనార్ధనరావులకు వ్యక్తిగత పరిచయాలు ఉండేవని ÷ూఎ÷ు పేర్కొంది. రమేష్, రాము స్వర్ణ బార్‌లో భాగస్వాములుగా ఉన్నారని, 2019లో దాని పేరు చెర్రీస్ బార్‌గా మార్చారని, 2017లో ఇబ్రహీంపట్నం బార్‌ల సిండికేట్‌లో రమేష్, రాములు కీలక పాత్రలో ఉన్నారని అధికారులు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు.

# రూ.1000 కోట్లతో ఓయూ అభివృద్ధి



హైదరాబాద్: చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) రూపురేఖలను మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. కార్పొరేట్ వర్సిటీలకు దీటుగా, అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో ఓయూను అభివృద్ధి చేసేందుకు రూ.1000 కోట్లకు పైగా వెచ్చించాలని నిర్ణయించింది. ఈ బృహత్ ప్రణాళిక అమలుపై సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం తన నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ప్రణాళికలో భాగంగా వర్సిటీలో ప్రపంచస్థాయి పరిశోధనా కేంద్రాలు, మెగా హాస్టళ్లు, హైటెక్ అకడమిక్ బ్లాకులు నిర్మించనున్నారు. వీటితో పాటు సైకిల్, వాకింగ్ ట్రాక్‌లు, క్రీడా సదుపాయాలు, హెల్త్ కేర్ సెంటర్, కన్వెన్షన్ హాల్ వంటి ఆధునిక హంగులను కల్పించనున్నారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పనలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో విద్యార్థులు, ప్రొఫెసర్ల అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు సిద్ధం చేసిన డిజైన్ నమూనాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని, వారి సలహాలు స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌తో పాటు డ్రాప్ బాక్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓయూ పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించేలా చిహ్నాలు ఏర్పాటు చేయాలన్నారు. వర్సిటీలోని చారిత్రక, వారసత్వ కట్టడాలను సంరక్షించాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. ఓయూ అభివృద్ధికి ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పునరుద్ఘాటించారు. పనుల పురోగతిని సమీక్షించేందుకు ఈ నెల10న తాను ఓయూను సందర్శిస్తానని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్



హైదరాబాద్: గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ కు సంబంధించిన సమ్మిట్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రానికి కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సమ్మిట్ ఉపయోగ పడుతుందన్నారు. గ్లోబల్ సమిట్.. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు సంబంధించింది, మా విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్లోబల్ సమిట్ వివరాలను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన మీడియాకు వివరించారు. డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటిగంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభిస్తారని చెప్పారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయని చెప్పారు. మొత్తం 27 సెషన్లు ఉంటాయన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంటరీ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తామని చెప్పారు. ఈ మేరకు శనివారం గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కలిసిన భట్టి సమ్మిట్‌కు ఆహ్వానించారు. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగిస్తారని చెప్పారు . మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుందని.. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుందని తెలిపారు. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుందన్నారు డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ మళ్లీ ప్రారంభం అవుతుందని భట్టి చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంద న్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వారు ఈ సమ్మిట్ లో పాల్గొనవచ్చని చెప్పారు. ఇండిగో విమాన సమస్య ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమైన వాళ్లు రావడానికి ఇబ్బంది ఉంటే వాళ్లకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో 27 సెషన్లు ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన నిపుణులు, నిష్ణాతులను సమిట్‌కు ఆహ్వానించాం. ఎయిర్‌లైన్స్ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని భావిస్తున్నాం. సమిట్‌కు వివిధ దేశాల ప్రతినిధులు భారీ సంఖ్యలో వస్తారు. ముఖ్యఅతిథులకు సమస్య వస్తే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తాం. ఇలాంటి సమిట్ గతంలో ఎప్పుడూ జరగలేదు' అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ అజెండా ఖరారైంది. సోమ, మంగళవారాల్లో ఫ్యూచర్‌సిటీ వేదికగా ఈ సమిట్ జరగనుంది. అంగరంగ వైభవంగా అంతర్జాతీయ ఆర్థిక సదస్సు నిర్వహణకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. రెండ్రోజుల సదస్సులో వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు. దేశ విదేశాల నుంచి ప్రముఖులు తరలిరానున్నారు. 8, 9 తేదీల్లో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని 'ఫ్యూచర్ సిటీ'లో 100 ఎకరాల విస్తీర్ణంలో సదస్సు నిర్వహిస్తున్నారు. దేశ, విదేశాల నుంచి దిగ్గజ పారిశ్రామికవేత్తలు, సినీ, క్రీడా ప్రముఖులు హాజరు కానుండడంతో.. అంతర్జాతీయ ప్రమాణాలతో వేదికలు సిద్ధమవుతున్నాయి. 9న సాయంత్రం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సెషన్‌లో పీవీ సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపీచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా పాల్గొననున్నారు. క్రియేటివ్ సెషన్‌లో రాజమౌళి, రితేష్ దేశ్‌ముఖ్, సుకుమార్, గునీత్ మోంగా, అనుపమ చోప్రా పాల్గొంటారు.

# యువతను దోచుకుంటున్నారు

అమరావతి: తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ కన్సల్టెంట్ల తాత్కాలిక నియామకాలపై ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. యువతను దోచుకుంటున్నారని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ఘాటుగా స్పందించింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. రిజర్వేషన్ నిబంధనలు పాటించట్లేదని, చట్టంలో లేని పోస్టులను భర్తీ చేస్తున్నారని కోర్టు పేర్కొంది. ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ)లో అకడమిక్ కన్సల్టెంట్ల నియామకం (2025–26)పై కీలక వ్యాఖ్యలు చేసింది. ఒప్పంద, పొరుగు సేవల విధానంలో తాత్కాలికంగా పోస్టులు భర్తీ చేయడాన్ని న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం తప్పుబట్టింది. విద్యాసంస్థలను అడ్డాకూలీల కేంద్రాలుగా మార్చడాన్ని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ నియామకాల విషయంలో పూర్తి వివరాలతో కోర్టులో కౌంటర్ వేయాలని ప్రభుత్వం, ఎస్వీయూ అధికారులను ఆదేశించింది ధర్మాసనం. తాత్కాలిక నియామకాలతో యువతను దోచుకుంటున్నారని, నిరుద్యోగుల పరిస్థితి ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. నాణ్యమైన విద్య పొందడం విద్యార్థుల హక్కు అని, అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులు చట్టంలో లేవని పేర్కొంది. విభాగాల వారీగా పోస్టుల భర్తీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, ఆ విధానాన్ని పాటించట్లేదని వ్యాఖ్యానించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలుపుదల చేస్తూ, పోస్టుల భర్తీ విషయంలో ముందుకెళ్లకుండా న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ కన్సల్టెంట్ల పోస్టుల భర్తీ ప్రక్రియపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.

# హిల్ట్ పాలసీపై స్టేకు నిరాకరణ

**హైకోర్టులో ప్రభుత్వానికి ఊరట**

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక భూములను ఇతర అవసరాలకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ టౌన్‌షిప్) పాలసీపై మధ్యంతర ఉత్తర్వులు (స్టే) ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది కేవలం విధానపరమైన ప్రకటన మాత్రమేనని, ఇంకా ఎలాంటి చర్యలు ప్రారంభించలేదని అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి కోర్టుకు వివరించడంతో ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హిల్ట్ పాలసీపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. ప్రభుత్వం నవంబర్ 22న జారీ చేసిన జీవో 27 హెచ్ఎండీఏ చట్టానికి, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా ఉందని ఆరోపిస్తూ ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ శ్యాంకోసీ, జస్టిస్ చలపతిరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్‌రెడ్డి వాదిస్తూ, పారిశ్రామిక భూములను నివాస, వాణిజ్య సముదాయాలకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై స్టే విధించకపోతే ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఈ వాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. హైదరాబాద్‌ను "గ్రీన్ సిటీ"గా మార్చే లక్ష్యంతోనే కాలుష్య పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించేందుకు ఈ పాలసీని తెచ్చామని తెలిపారు. బాలానగర్, కూకట్‌పల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది కేవలం విధానపరమైన నిర్ణయమని, హెచ్ఎండీఏ చట్టం ప్రకారమే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, మాస్టర్ ప్లాన్‌ను సవరిస్తామని, అందుకు ఇంకా సమయం ఉందని స్పష్టం చేశారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరిస్తూ విచారణను వాయిదా వేసింది.

## లయన్స్ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల (అక్షయ) ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కు ఘన నివాళి

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, డిసెంబర్ 06 :**




భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని పోలీసుస్టేషన్ సెంటర్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి లైన్స్ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల అధ్యక్షులు ఆవుల జనార్ధన్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రావు తో పాటు పల్నాడు జోన్ లయన్స్ క్లబ్ చైర్మన్ టంగుటూరి వెంకట సతీష్ కుమార్, పిడుగురాళ్ల లయన్స్ క్లబ్ కోశాధికారి సిస్టల పట్టాభి, ఎడవల్లి ఏడుకొండలు, వేముల సత్యనారాయణ తదితర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాతకు నివాళులు అర్పించి ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం అత్యుత్తమైన రాజ్యాంగాన్ని అందించి బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో మేలు చేసిన ఈ రాజ్యాంగం భవిష్యత్ తరాల వారికి ఇంకా ఉపయోగకరంగా ఉండాలని కొనియాడారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు

**పొన్నూరు, ఉదయం న్యూస్, డిసెంబర్ 06 :**



భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1956 డిసెంబర్ ఆరవ తేదీన మరణించటం దళిత జాతికే కాక, యావత్ ప్రజలు ఒక మహా పురుషుడిని ఒక గొప్ప వ్యక్తిని కోల్పోవడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. పొన్నూరులో స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆరేటి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వాళ్ళ ఓటు హక్కు పని గంటల హక్కు మహిళలకు ఓటు హక్కు అంటరానితనాన్ని నిర్మూలించడానికి మన దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు చేశారని అన్నారు. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు జంపని గోవిందరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సత్తిబాబు, వెంకటేష్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మితకు నివాళు లర్పించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఈరోజు వనపర్తి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ మహనీయుని విగ్రహానికి భారత రాష్ట్ర సమితి వనపర్తి పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ టిఆర్ఎస్ పార్టీ పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నందిమల్ల అశోక్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ తదితరులు ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## చరిత్రలో ఎన్నడూ రీతిలో హైదరాబాద్ లో ఆపరేషన్ కవచ్: సజ్జనార్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఆపరేషన్ కవచ్ పేరుతో నాకాబందీ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వెల్లడి.రాత్రి 10 గంటల నుంచి నాకాబందీ నిర్వహిస్తున్నామన్న సజ్జనార్.5,000 మంది పోలీసు సిబ్బందితో ఏకకాలంలో 150 కీలక ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు.హైదరాబాద్ నగరంలో ఆపరేషన్ కవచ్, పేరుతో నాకాబందీ నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ వెల్లడించారు. కమిషనరేట్ చరిత్రలో ఇదివరకు ఎన్నడూ లేని విధంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు.

హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలను మరింత పటిష్ఠం చేసే దిశగా, రాత్రి 10 గంటల నుంచి 'ఆపరేషన్ కవచ్' పేరుతో నగరవ్యాప్తంగా విస్తృతమైన నాకాబందీని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్ చరిత్రలోనే మొదటిసారి దాదాపు 5,000 మంది పోలీసు సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. ఏకకాలంలో 150 కీలక ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు చేపడుతున్నామన్నారు.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో శాంతిభద్రతలు, ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్ విభాగాలతో పాటు ఆర్మ్‌డ్ రిజర్వ్, బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ బృందాలు సంయుక్తంగా పాల్గొంటున్నట్లు చెప్పారు. ప్రజా భద్రత కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో నగర పౌరులందరూ పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద కదలికలు గమనిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## కరెంట్ షాక్ తో యువకుడు మృతి పరామర్శించిన ఎమ్మెల్యే.

**ఉదయం న్యూస్ వనపర్తి..**




వనపర్తి పట్టణం 2వ వార్డుకు చెందిన కమ్మరి వంశీ చారి శుక్రవారం రాత్రి కరెంట్ షాక్ తో మృతి చెందారు.వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ చే విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శనివారం వనపర్తి జిల్లా ఆస్పత్రి వద్ద కుటుంబ సభ్యులను పరామర్శించి, మార్చూరులోని మృతదేహాన్ని చూస్తూ సంతాపం వ్యక్తం చేశారు.కుటుంబానికి ప్రభుత్వపరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంజిత్ హరీష్ రాఖి వెంకీ తదితరులు ఉన్నారు.

## రాతన గ్రామంలో అంగరంగ వైభవంగా విశ్వవిఖ్యాత నట సార్వభౌమ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

**హాజరైన ఎన్టీఆర్ కుమారుడు మోహన్ కృష్ణ,మనుమరాలు మోహన్ రూప.కార్యక్రమానికి హాజరైన పలువురు ఎమ్మెల్యేలు,కార్పొరేషన్ చైర్మన్లు.మండల కేంద్రంలో త్వరలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు.**



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

తుగ్గలి మండల పరిధిలోని గల రాతన గ్రామం నందు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.శనివారం రోజున రాతన గ్రామం నందు ప్రధాన రహదారిపై పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాం బాబు అధ్యక్షతన ఎన్టీఆర్ మూడవ కుమారుడు మోహనకృష్ణ, ఎన్టీఆర్ మనుమరాలు మోహన రూప, విగ్రహ దాత పారా ప్రసాద్,జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు లు ఎన్టీఆర్ అభిమానులు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు.అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలలు వేసి జయహో ఎన్టీఆర్ అనే నినాదాలతో సభా ప్రాంగణం దద్దరిల్లిపోయింది. పెరవలి గ్రామానికి చెందిన పారా విశ్వనాథ్,పారా ప్రసాద్ లు విగ్రహాన్ని రాతన గ్రామానికి బహూకరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి రాతన గ్రామ మాజీ సర్పంచ్ మనోహర్ చౌదరి మాట్లాడుతూ ఎంతోమందికి రాజకీయ భవిష్యత్తును అందించిన ఎన్టీఆర్ సేవలను మరువలేమని,ఆయన సేవలకు గుర్తుగా అందరి సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు.అనంతరం జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి మాట్లాడుతూ సూర్యచంద్రులు ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ,ఎన్టీఆర్ సేవలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన తెలియజేశారు.ఎన్టీఆర్ కుమారుడు మోహన కృష్ణ,మనవరాలు మోహన రూప లు మాట్లాడుతూ ప్రజల కోసమే తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తిని వారు కొనియాడారు. కష్టాన్ని నమ్ముకుని విశ్వవ్యాప్తంగా తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన గొప్ప వ్యక్తిని వారు తెలియజేశారు.మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ ఎన్టీఆర్ విగ్రహాలను ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కుటుంబానికి సంబంధించిన సభ్యులు ఎవరైనా గాని హాజరుకావాలని ఆయన ఎన్టీఆర్ కుటుంబ సభ్యులకు తెలియజేశారు.ఎమ్మిగనూరు శాసనసభ్యులు జయ నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు 9 నెలలలోనే పార్టీని స్థాపించి దేశ రాజకీయాలలో చక్రం తిప్పాడని ఆయన తెలియజేశారు. త్వరలో ఎమ్మిగనూరు నందు తన తండ్రి బీవీ మోహన్ రెడ్డి,ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ ఉంటుందని ఆయన తెలియజేశారు.పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ సేవలు ప్రజల గుండెల్లో స్థిరంగా నిలిచిపోయాయని, ఆయన ఆశయాల సాధనకై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లు కృషి చేస్తున్నారని ఆయన తెలియజేశారు. ఇప్పటివరకు చిత్తశుద్ధితో పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని ఆయన తెలియజేశారు. త్వరలో మండల కేంద్రమైన తుగ్గలి లో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ జరుగుతుందని సభాముఖంగా ఎన్టీఆర్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తెలియజేశారు. త్వరలో పత్తికొండ నియోజకవర్గ వ్యాప్తంగా 10 విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ఆయన ఎన్టీఆర్ కుటుంబ సభ్యులకు తెలియజేశారు.ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు తప్పకుండా హాజరుకావాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సినిమా డైరెక్టర్ వైవిఎస్ చౌదరి, మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి,టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మారెళ్ళ సింగిల్ విండో ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి,తుగ్గలి మాజీ జడ్పిటిసి వరలక్ష్మి,ఆలూరి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి,వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ,కురవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవేంద్రప్ప,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు, మద్దికేర మాజీ జెడ్పిటిసి పురుషోత్తం చౌదరి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసులు,రాతన కృష్ణమూర్తి,రాతన గోవిందరెడ్డి,టిడిపి మహిళా నాయకురాలు రాతన ఈరమ్మ,ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపాల్ తదితర కార్పొరేషన్ చైర్మన్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారుల హామీతో ఆందోళన విరమణ శవాన్ని తీసుకెళ్లిన ముసలయ్య బంధువులు



**కారంపూడి, ఉదయం న్యూస్, డిసెంబర్ 06 :**

మృతుడు బత్తుల ముసలయ్యకు న్యాయం చేస్తామంటు రెవెన్యూ అధికారులు హామీ ఇచ్చారు దీంతో ఉదయం నుండి కార్యాలయం ముందు శవంతో ఆందోళన చేస్తున్న ఆందోళనకారులు అధికారుల మాట విని వారి మీద నమ్మకంతో ఆందోళన విరమించి శవాన్ని అక్కడినుంచి తరలించారు.

## పానుగంటి. చెన్నయ్యసేవాతత్పరుడు. పోలీస్ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేసిన సంస్కర్త.

**ఉదయం న్యూస్ వనపర్తి.**




సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి . నిరంజన్ రెడ్డి పోలీస్ అధికారి పానుగంటి .చెన్నయ్య(బుద్ధారం)అంబేద్కర్ విజ్ఞాన సేవా సంస్థ ఆధ్వర్యంలోజరిగిన సంస్మరణ సభలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఒక కుగ్రామం బుద్దారం దళిత కుటుంబములో పుట్టి పోలీస్ కానిస్టేబుల్ గా జీవితం ప్రారంభించి సేవా గుణం అలవర్చుకొని సమాజములో కీర్తి ప్రతిష్ఠలు సంపాదించుకున్న చెన్నయ్య ధన్యజీవి అని కొనియాడారు. పోలీస్ కానిస్టేబుల్ హక్కులకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి పోలీస్ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి సంస్కరణలు సాధించారని అదేవిధంగా గ్రామములో యువజన సంఘాలు ఏర్పాటు చేసి యువతలో చైతన్యం తెచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడినారని అన్నారు.సమాజానికి చెన్నయ్య స్ఫూర్తి అని అన్నారు.

## ఎన్టీఆర్ కుటుంబ సభ్యులను కలసిన టిడిపి నాయకురాలు రాతన ఈరమ్మ



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

తుగ్గలి మండల పరిధిలోని గల రాతన గ్రామం నందు ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన ఎన్టీఆర్ మూడవ కుమారుడు మోహన కృష్ణ ను,ఎన్టీఆర్ మనుమరాలు మోహన రూపను టిడిపి తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు రాతన ఈరమ్మ శనివారం రోజున రాతన గ్రామం నందు మర్యాదపూర్వకంగా కలిశారు.ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భాగంగా రాతన గ్రామానికి విచ్చేసినందుకు చాలా సంతోషంగా ఉందని ఆమె వారికి తెలియజేశారు.పత్తికొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటినుంచి జరిగే ప్రతి యొక్క ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని ఆమె తెలియజేశారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన డిహెచ్పిఎస్ నాయకులు

**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్)**




పత్తికొండ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పత్తికొండ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎన్ రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఆరు గురు దాసు వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఏ శేఖర్ ముందుగా అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని విరుద్ధంగా నేడు బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని ఈ మధ్యనే ఆపరేషన్ పేరుతో బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో భారత పౌరులు ఆదివాసీలు అయినటువంటి మావోయిస్టుల అగ్ర నాయకులు హిడ్మాను మరికొంతమంది మావోయిస్టులపై ఎన్కౌంటర్ చేయడము ఇది దుర్మార్గపు చర్య అని మనిషికి మనిషి స్వేచ్ఛ తో జీవించే హక్కు ప్రతి ఒక్క పౌరునికి ఉందని వారి హక్కులను హరించే విధంగా నేడు బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని వారన్నారు దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేక అలాగే రాజ్యాంగ హక్కులను కాపాడుకునేందుకు ఎస్సీలు బీసీలు మైనార్టీలు అన్ని వర్గాల ప్రజలు రాజ్యాంగ హక్కులను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు రంగన్న మండల కార్యదర్శి యు కారుమంచి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజా సాహెబ్ జిల్లా సమితి పెద్ద వీరన్న కారన్న నెట్టకంటయ్య సహాయ కార్యదర్శి కాశి వెంకట్రామిరెడ్డి ఎం ఖాన్ రవి సిద్దు రాజప్ప పరశురాముడు మహిళా నాయకురాలు రామాంజనమ్మ మాధవి లతోపాటు పార్టీ ప్రజాసంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన టిడిపి నాయకులు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల రాతన గ్రామం నందు ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శాంబాబు ను మారెళ్ళ సింగిల్ విండో ప్రెసిడెంట్ వై.వి ప్రభాకర్ రెడ్డి,రాతన టిడిపి సీనియర్ నాయకులు గోవిందరెడ్డి లు మర్యాదపూర్వకంగా కలసి శాలువాను కప్పి పూలమాలలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు మారెళ్ళ సింగిల్ విండో ప్రెసిడెంట్ వై.వి ప్రభాకర్ రెడ్డి కు,రాతన సీనియర్ టిడిపి నాయకులు గోవిందరెడ్డి కు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

## పోలికపాడు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బంగారయ్య గెలిపించండి అఖిలపక్ష ఐక్యవేదిక డాక్టర్ సతీష్ యాదవ్ .

**ఉదయం న్యూస్ వనపర్తి.**



భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వర్ధంతి సందర్భంగా గోపాల్పేట మండలం పోల్కేపాడు గ్రామంలో ఘనంగా నివాళు లు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక.
ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ, ఏడు దశాబ్దాలుగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పేదల బతుకులు లో ఆశలు నింపుతున్నాయని, వారికి రిజర్వేషన్ల పరంగా కూడు గూడు గుడ్డ దొరుకుతుందని చెప్తూ, అలాగే రాజ్యాంగంలోని లోసుగులను ఉపయోగించుకుని అక్రమార్కులు చేస్తున్న అవినీతిని ఎండగడుతూ వారు సమాజం కోసం చేసిన మంచి పనికై ఈరోజు పోలికేపాడు వచ్చి బంగారయ్య గెలుపుకు పనిచేస్తున్నామని, 40 సంవత్సరాలుగా ఒక గ్రామంలో పట్టిపీడిస్తున్న శని ని వదిలించాలని ప్రజలకు పిలుపునిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ సతీష్ యాదవ్, బీ.ఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ మైబూస్ గారు, వెంకటేశ్వర్లు, పోల్కేపాడు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బంగారయ్య, కురుమయ్య, రామస్వామి, నాగరాజు, రమేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు, యాదవ సంఘం నాయకులు, పోలికేపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదలకు భరోసా.. కడపలో మరో విడత సి ఎం ఆర్ ఫ్ చెక్కుల పంపిణీ!

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడప నియోజకవర్గంలో పేద ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి రెడ్డి మరో విడత ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.శనివారం 29 మంది లబ్ధిదారులకు రూ. 22,49,916/- విలువైన చెక్కులను మాధవి రెడ్డి స్వయంగా అందజేశారు.కడపలో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో మాధవి రెడ్డి ఎప్పుడూ ముందుంటున్నారు. ఇప్పటి వరకు కడప నియోజకవర్గంలో మొత్తం 351 మందికి ద్వారా దాదాపు రూ. 3.5 కోట్ల ఆర్థిక సాయాన్ని మంజూరు చేయించడం విశేషం. పేదల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యమని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఆర్గనైజింగ్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు

# కాశిరెడ్డి నాయన ఆరాధన ఉత్సవాల్లో పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి...

**కొలిమిగుండ్ల డిసెంబర్ 6(ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని కొండమీద పల్లి గ్రామ సమీపంలో ఉన్న కాశిరెడ్డి నాయన స్వామి ఆలయం నందు నిర్వహించిన ఆరాధన ఉత్సవాల్లో మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మూలే రామేశ్వర్ రెడ్డి కాశిరెడ్డి నాయన స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గజ్జల నరసింహారెడ్డి, గజ్జల నాగేశ్వర్ రెడ్డి, గజ్జల కృష్ణమోహన్ రెడ్డి, గజ్జల విశ్వనాథ్ రెడ్డి, గజ్జల నాగేశ్వర్ రెడ్డి, గూడూరు హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భరోసా.. కడపలో మరో విడత CMRF చెక్కుల పంపిణీ!



కడప నియోజకవర్గంలో పేద ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి రెడ్డి గారు మరో విడత ముఖ్యమంత్రి సహాయ నిధి (%CMRF%) చెక్కులను పంపిణీ చేశారు.ఈరోజు 29 మంది లబ్ధిదారులకు రూ. 22,49,916/- విలువైన చెక్కులను మాధవి రెడ్డి గారు స్వయంగా అందజేశారు.కడపలో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో మాధవి రెడ్డి గారు ఎప్పుడూ ముందుంటున్నారు. ఇప్పటి వరకు కడప నియోజకవర్గంలో మొత్తం 351 మందికి %జవీ=ఖీ% ద్వారా దాదాపు రూ. 3.5 కోట్ల ఆర్థిక సాయాన్ని మంజూరు చేయించడం విశేషం. పేదల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యమని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఆర్గనైజింగ్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు

# బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల ప్రకారం,పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 69వ వర్ధంతిని అత్యంత గౌరవప్రదంగా నిర్వహించారు.శిల్పా ఎస్టేట్‌లోని శ్రీమతి బుట్టా రేణుక గారి కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం, అంబేద్కర్ విగ్రహం వరకు విశాల బైక్ ర్యాలీ రూపంలో కొనసాగింది. అనంతరం అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఆయన సేవలను స్మరించుకొని నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు.ప్రజాస్వామ్య నిర్మాణంలో అంబేద్కర్ గారి పాత్రను స్మరించుకుంటూ ఆయన బోధనలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన చూపిన మార్గమే దేశానికి పునాది అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు చేపట్టిన కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించే సంకల్పంతో ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రతి ఇంటికీ ప్రభుత్వ సేవలను చేరువ చేసిందని పేర్కొన్నారు. ఇది అంబేద్కర్ గారి సమానత్వ దృక్పథానికి నిజమైన ప్రతిబింబమని అన్నారు.అంబేద్కర్ కలలుగన్న విద్యా సాధికారత దిశగా గత జగన్ ప్రభుత్వం అమలు చేసిన "జగనన్న విద్యా దీవెన", "జగనన్న వసతి దీవెన", "నాడు%-%నేడు పాఠశాలల అభివృద్ధి కార్యక్రమం" వేలాది పేద విద్యార్థుల భవిష్యత్తును వెలుగులోనికి తీసుకొస్తున్నాయని నాయకులు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం అంబేద్కర్ చూపిన దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని అభినందించారు.మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం చేపట్టిన "చేయూత" వంటి పథకాలు, సొంత ఆదాయ మార్గాలను పెంచేందుకు స్వయం సహాయక సంఘాలకు సరళమైన రుణాల అందుబాటు, మహిళలకు గౌరవం%-%అవకాశాలు కల్పించే సంక్షేమ కార్యక్రమాలు అన్ని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నాయని వ్యాఖ్యానించారు.నవరత్నాల పథకాల ద్వారా పేదలకు ఉచిత గృహాలు కేటాయించడం, జగనన్న కాలనీలు ఏర్పాటు చేయడం ద్వారా వేలాది నిరుపేద కుటుంబాలకు గృహసౌభాగ్యం అందించారని నాయకులు ప్రశంసించారు.ఇది అంబేద్కర్ గారి సామాజిక పునర్నిర్మాణ సిద్ధాంతాల అమలుకు ఉత్తమ ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.అలాగే అనేక వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బోర్డులు, సంస్థలు ఏర్పాటు చేసి ఆ వర్గాలకు విడిగా నిధులు కేటాయించడం, విద్య%-%ఉద్యోగార్థ అవకాశాల్లో ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని నిర్మించే దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ,
మండలాల నాయకులు, కార్యకర్తలు,పార్టీ వివిధ విభాగాల మరియు అనుబంధ విభాగాల, ఎస్సీ,ఎస్టీ,బీసీ విభాగాల నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి చేసిన కోలా విశాలాక్షి.

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి డిసెంబర్ 6**



శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యురాలు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సతీమణి కోలా విశాలాక్షి సత్యవేడు నియోజకవర్గంలోని కేవీబీపురం మండలం కలత్తూరు గ్రామంలో ఇటీవల జరిగిన దిత్వా తుఫాన్ భాదితులకు సుమారు 66 మంది పిల్లలకు వివిధ ఆహార పదార్థాలు, బట్టలు, పుస్తకాలు పంపిణీ చేసిన అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# సర్పంచి ఎన్నికల్లో భాగంగా డోర్ టు డోర్ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు.ఘనపూర్ మండల కేంద్రంలో ఘనపూర్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆగారం పద్మమ్మ ఉంగరం గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని ఘనపూర్ మండలం ఇన్చార్జులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మాజీ కౌన్సిలర్ విభూతి నారాయణ ఎస్.కె పాషా సర్పంచ్ అభ్యర్థి ఆగారం పద్మమ్మ కుమారుడు ప్రకాష్ గణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ఘనపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆగారం పద్మమ్మ గారిని సర్పంచిగా గెలిపించుకుంటే ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు సన్న బియ్యం కొత్త పెన్షన్లు అరుదులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పథకాలు అందజేస్తామని గ్రామపంచాయతీలో సీసీ రోడ్లు మురికి కాలువలు కరెంటు స్తంభాలు వీధిలైట్లు వాటర్ ట్యాంకులు లాంటి సమస్యలు గెలిచిన వెంటనే పరిష్కరిస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేగా రెడ్డి నాయకత్వంలో గణపురం గ్రామపంచాయతీ ని అభివృద్ధి చేసుకుందామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.స్థానిక సర్పంచ్ఎన్నికల్లో బిజెపి నాయకులు మత ప్రచారం చేసుకుంటూ ప్రజలను మోసపూరిత మాటలతో ప్రచారం చేస్తున్నారు బిజెపి నాయకులకు దమ్ముంటే కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్రానికి పంపిస్తే బిజెపి నాయకులు వాళ్ళ రాజకీయ లబ్ధి కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు బిజెపి నాయకులు వాళ్ల రాజకీయం లబ్ధి కోసమే తప్ప ప్రజలకు ఏమైపోయినా మాకేంటి లే అని అనుకుంటున్నారు మీకు సిద్ధ శుద్ధి ఉంటే మీ నరేంద్ర మోడీ గారిని 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఆమోదించి స్థానిక ఎన్నికల్లో ఓట్లు వాడడానికి రావాలని అంతవరకు ఓట్లు అడగడానికి బిజెపి పార్టీ నాయకులకు నైతిక హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు.ఈ కార్యక్రమంలో గణపురం మండల నాయకులు మాజీ ఎంపీపీ వెంకటయ్య గణపురం మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల జిల్లా అధ్యక్షులు రమేష్ రాజు డాక్టర్ నరేందర్ గణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# రాజకీయనేతలు-వ్యక్తిగత సహాయకులు...!

అదేదో వెంకటేష్ సినిమాలో పిఏ గారి ఎమ్మెల్యే అంటూ..ఒక పాత్ర సంబోధిస్తుంది. అదేమిటి...? ఎమ్మెల్యేగారి పిఏ అని అనాలి కదా..అంటే..అదంతే.. అంటాడు.. ఎమ్మెల్యే పాత్రధారి. ఎందుకు ఇలా..అంటే..మా బొక్కలన్నీ పిఏలకే తెలుసు కనుక వారు ఆడమన్నట్లు ఆడాల్సిందే అంటాడు. అచ్చం ఇప్పుడు రాష్ట్రంలోని పలువురు ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఐఏఎస్ అధికారులు, ఇతర అధికారులు దగ్గర పనిచేసే వ్యక్తిగత సహాయకులదే పెత్తనం. గత వైకాపా ప్రభుత్వంలోనూ వీళ్లదే హవా. అయితే..ఇటీవల కాలంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై కూటమి ప్రభుత్వం విచారణ జరిపిస్తుంటే.. దీనిలో నిందితులైన రాజకీయనాయకులతో పాటు, వారి వ్యక్తిగత సహాయకుల అక్రమాలు కూడా బయటకు వస్తున్నాయి. తాజాగా టీటీడీ కల్తీ లడ్డూ వ్యవహారంలో టీటీడీ మాజీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డితో పాటు, ఆయన పిఏ అప్పన్న పాత్ర ఉందనే విషయం బయటకు వచ్చింది. ఈ అప్పన్న వ్యవహారాలపై మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ అప్పన్న వై.వి.సుబ్బారెడ్డి పిఏ కాదని, ఆయన తెలుగుదేశం పార్టీ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిఏ అని మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి చెబుతున్నారు. నిన్నటి మీడియా సమావేశంలో ఆయన అప్పన్న అనే వ్యక్తి సుబ్బారెడ్డి పిఏ కాదని, ఆయన వేమిరెడ్డికి దగ్గరి వాడని ఇప్పుడూ ఏపీ భవన్‌లో పనిచేస్తున్నారని, నెల నెలా వేమిరెడ్డి నుంచే అతను జీతం పొందుతున్నాడని వెల్లడించారు. అయితే..ఆయన చెప్పేది కొంత వరకూ నిజమే. ఇప్పుడు అప్పన్న అనే వ్యక్తి వేమిరెడ్డికి వ్యక్తిగతంగా సహాయకుడిగా ఉండవచ్చు. అయితే..అంతకు ముందు..తిరుమలలో లడ్డు కల్తీ



జరిగినప్పుడు ఈ అప్పన్న అనే వ్యక్తి వై.వి.సుబ్బారెడ్డి వద్దే ఉన్నాడు. దాన్ని దాచిపెట్టి జగన్మోహన్‌రెడ్డి అప్పన్న వేమిరెడ్డి పిఏ అంటూ అలవోకగా అసత్యాలు చెప్పేస్తున్నారు.వాస్తవానికి ఈ పిఏలు ఎవరి దగ్గరగా నిలకడగా ఉండరు. అధికారం మారినప్పుడు గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలు దగ్గర పనిచేసిన వారు..అధికారంలోకి వచ్చిన పార్టీ నేతల వద్ద చేరతారు. దీనికి అధికారంలోకి వచ్చిన వారు కూడా సహకరిస్తారు. కొంత మంది అయితే..ఫలానే వ్యక్తే పిఏగా ఉండాలంటూ ముందే నిర్ణయం తీసుకుని అతనినే పెట్టేసుకుంటారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత..పాత వ్యక్తిగత సహాయకులను తీసుకోవద్దంటూ..ముఖ్యమంత్రి చంద్రబాబు పదే పదే చెప్పినా..ఎవరూ వినిపించుకోలేదు. కొందరు మంత్రులైతే..తెలంగాణకు చెందిన వారి కోసం పట్టుపట్టి ప్రత్యేక అనుమతి తీసుకుని తెప్పించుకున్నారు. ఇలా వారే ఎందుకంటే..వారికి ఉన్న అనుభవమే కారణం. ఏ ఫైల్‌కు ఎంత రేటు తీసుకోవచ్చు..ఎక్కడ అక్రమాలు చేయవచ్చు..ఎలా సంపాదించుకోవచ్చు...సంపాదించింది ఎలా దాచుకోవచ్చనేది వారికే తెలుసు కనుక వారి కోసం ఈ నాయకులు పట్టుపడుతుంటారు. అప్పన్న వ్యవహారంలాగా చాలా మంది మంత్రుల వద్ద, ఎమ్మెల్యేల వద్ద..ఇలాంటి వారే ఉన్నారు. గతంలో వైకాపా మంత్రుల, ఎమ్మెల్యేల వద్ద చేసిన వారు..

ఇప్పుడు కూటమి మంత్రుల వద్ద పిఏలుగా, పిఎస్‌లుగా, ఓఎస్డీలుగా వెలగబెడుతున్నారు. వీరి వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తున్నా..ప్రభుత్వం మాత్రం వారిని తొలగించడానికి వెనకాడుతోంది. కాగా వైకాపాలో పిఏల వ్యవహారం మరీ గమ్మత్తుగా ఉంటుంది. ముందు సజ్జల రామకృష్ణారెడ్డి
వద్ద పిఏగా చేసిన వ్యక్తి తరువాత విజయసాయిరెడ్డి చేరతారు..తరువాత అదే వ్యక్తి వై.వి.సుబ్బారెడ్డి వద్దకు..అలా రంగుల రాట్నంలా తిరుగుతూనే ఉంటారు. ఇలా ఎందుకంటే..అదో వ్యూహం..ఏదైనా అవినీతి, అక్రమాలు బయటకు వచ్చినప్పుడు పిఏల మీద ఏసేసి..అతను తమవద్ద లేడని, తమకు సంబంధం లేదని తప్పించుకోవడానికి ఇదో ఎత్తుట. మొత్తం మీద..ఇప్పుడు అప్పన్న వ్యవహారం మిగతా పిఏల వ్యవహారాలను బయటకు తెస్తోంది.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్బంగా నివాళులు

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం ప్రాజెక్టు**

సంఘ సంస్కర్త మేధావి దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీశైలం ప్రాజెక్టు రింగ్ పార్క్ సెంటర్ నందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్.చిన్న మారెన్న, శ్రీశైలం మండల అధ్యక్షులు దర్శనం నాగరాజు మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించి భారత రాజ్యాంగాన్ని రచించడంలో దళితులకు ఓటు అనే



ఆయుధంతో రాజ్యాధికారం సాధించాలని ఎన్నో కలలు కన్న అంబేద్కర్ ఆశయాన్ని అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యమై రాజ్యాధికారం సాధించాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లా కృష్ణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠాలు నేర్చుకోని కాంగ్రెస్ నేతలు !

అసమర్థ రాజకీయాల వల్ల ప్రజా సమస్యలపై పోరాడడంలో కాంగ్రెస్ విఫలం అవుతూనే ఉంది. కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను చేపట్టాక రాహుల్ వైఫల్యం చూశాం. ఆయన ఓ రకంగా పారిపోయాడనే చెప్పాలి. దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టమైన అవగాహన లేదు. అందుకే రాహుల్ ఎప్పుడూ విఫల నాయకుడిగానే ఉంటున్నారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే ఓ ఎజెండా ఉండాలి. కానీ రాహుల్‌కు అలాంటిదేమీ లేదని గత పదేళ్లుగా చూస్తూనే ఉన్నాం. ఓట్ చోరీ, గద్దీ చోడ్ అంటూ నినాదాలు, పార్లమెంట్ సమయాన్ని వృధా చేయడం, పేరుకు ఖర్గేను అధ్యక్షుడిని చేయడం వంటివన్నీ పనిచేయవని గుర్తిచడం లేదు. వంశపారంపర్య రాజకీయాలు చేయడం మానుకోవడం లేదు. వారి ఇంటినుంచే ముగ్గురు ఎంపిలో ఉన్నారు. తల్లీకొడుకు, కూతురు ఎంపిలు. అల్లుడు రాబర్ట్ వాద్రా కూడా రెడీగా ఉన్నాడు. పాదయాత్ర తప్ప రాహుల్ చేసింది, దేశానికి ఒరగబెట్టిందీ ఏమీ లేదు. గత పదేళ్ల యూపిఏ పాపాలను ప్రజల మరచిపోలేదు. మోడీ పాలనను, మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. అయితే సమస్యలను ఎండగట్టే ప్రయత్నం చేయకుండా కేవలం..రచ్చ చేయడం ద్వారా మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చూస్తోంది. అలా చేసి గత ఎన్నికల్లో ధమాల్ మంది. మరో నాలుగేళ్ల వరకు ఆ అవకాశం లేదు. ఈ లోగా కాంగ్రెస్ అంతర్గత సమస్యలను పరిష్కరించుకోవడం, ప్రజా సమస్యలపై దీర్ఘకాలిక పోరాటం చేయడం విపక్ష నేతగా రాహుల్ పనిచేయాలి. కర్నాటకలో సిఎం కుర్చీ కోసం కుమ్ములాటలు సాగుతున్నాయి. దీనిని సమర్థంగా పరిష్కరించే ధైర్యం రాహుల్‌కు లేదు. ఎందుకంటే కరవమంటే కప్పకు..విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా కర్నాటక వ్యవహారం ఉంది. రెండున్నరేళ్లు అయ్యింది కనుక డికె శివకుమార్‌కు ఒప్పందం ప్రకారం సిఎం సీటు అప్పగించాలి. దీనిని కూడా సమర్థంగా నిర్వహించలేక పోతున్నారు. పార్టీ అధిష్ఠానం ఆదేశం మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ పదవిని ఆశిస్తున్న డీకే శివకుమార్ మధ్య ఇటీవల బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లు జరిగాయి. అయినంత మాత్రాన సమస్య సమిసిపోదు. ఏం చేయాలో కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్న కార్నాటక నేత ఖర్గేకే తెలియదు. సమస్యను పరిష్కరించే సత్తా ఖర్గేకు లేదు. ఇంటిపోరునే పరిష్కరించుకోలేని నేతలు బిజెపిపై వేలెత్తి చూపడం ప్రజలు గమనించడం లేదనుకుంటే ఎలా? వీరి సమర్థత ఎలాంటిదో దీనిని బట్టి తెలుసుకోవచ్చు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం





# ఫైనల్ మ్యాచ్‌కు పెద్ద మార్పులు!

## ప్రసిద్ధ్ కృష్ణకు ఉద్వాసన పలికే చాన్స్

## నితీష్ కుమార్ రెడ్డికి అవకాశం!!

## నేడు దక్షిణాఫ్రికాతో భారత్ మూడో వన్డే


భారత్- దక్షిణాఫ్రికా మధ్య వన్డే సిరీస్ ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. విశాఖపట్నంలో జరిగే మూడో, చివరి వన్డే రెండు జట్లకు 'డూ ఆర్ డై' మ్యాచ్ అవుతుంది. మొదటి మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత, భారత్ రెండో వన్డేలో ఘోరంగా దెబ్బతింది. దక్షిణాఫ్రికా 359 పరుగుల భారీ లక్ష్యాన్ని సులభంగా ఛేదించింది. కాబట్టి, ఇప్పుడు కెఎల్ రాహుల్ కెప్టెన్సీలోని జట్టుపై ఒత్తిడి రెట్టింపు అయింది. రెండో వన్డేలో భారత బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ. 8.2 ఓవర్లలో 85 పరుగులు సమర్పించుకున్నాడు. ఒక్క వికెట్ కూడా తీయలేదు. అతని ప్రదర్శన మొత్తం సిరీస్‌లో సాధారణంగా ఉంది. నిరంతరం పరుగులు ఇవ్వడం, ఎటువంటి ప్రభావాన్ని చూపించలేకపోవడంతో, సెలెక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ ఇప్పుడు మార్పులకు మాత్రమే అవకాశం ఉంది. నిర్ణయాత్మక మ్యాచ్‌లో ప్రసిద్ధ్ కృష్ణను జట్టు నుంచి ఉద్వాసన పలకాలని భావిస్తున్నారు.నివేదికల ప్రకారం, అతని స్థానంలో యువ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని ప్లేయింగ్ 11లో చేర్చవచ్చు. నితీష్ రెడ్డి దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. డెత్ ఓవర్లలో వేగంగా పరుగులు చేయడంతో పాటు వికెట్లు తీసే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉన్నాడు. విశాఖపట్నం పిచ్ బ్యాటింగ్‌కు సహకరిస్తుంది. కాబట్టి, జట్టుకు బ్యాటింగ్‌లో లోతును అందించగల ,బౌలింగ్‌లో ఆరో ఆప్షన్‌గా సహాయపడే ఆల్ రౌండర్ అవసరం. గత రెండు మ్యాచ్‌లలో టీమ్ ఇండియా చివరి ఓవర్లలో పరుగులు సాధించడంలో ఇబ్బంది పడింది. అటువంటి పరిస్థితిలో, నితీష్ రెడ్డిని చేర్చడం భారత బ్యాటింగ్‌కు బలాన్ని చేకూరుస్తుంది. జట్టు సమతుల్యతను కూడా మెరుగుపరుస్తుంది.ప్రసిద్ధ్ కృష్ణను తొలగిస్తే, బౌలింగ్ యూనిట్ ఈ విధంగా ఉండవచ్చు, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, నితీష్ రెడ్డి ఆరో బౌలర్‌గా ఉంటారు. ఈ కలయిక జట్టుకు బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలలో స్థిరత్వాన్ని అందిస్తుంది. ఆఖరి వన్డేలోనూ టీమిండియా తుది జట్టులో మార్పులు చేసే అవకాశం లేదు. శ్రేయస్ అయ్యర్ గైర్హాజరీలో వచ్చిన అవకాశాన్ని రుతురాజ్ గైక్వాడ్ అందుకున్నాడు. అద్భుత సెంచరీతో ఆకట్టుకున్నాడు. దాంతో రిషభ్ పంత్, తిలక్ వర్మ, ధ్రువ్ జురెల్ బెంచ్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో వచ్చిన అవకాశాలను యశస్వి జైస్వాల్ అందిపుచ్చుకోలేకపోయాడు.వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు. అయితే మూడో వన్డేలో అతనికి ఆఖరి అవకాశం దక్కనుంది. ఒకవేళ జైస్వాల్‌ను తప్పించాలనుకుంటే రుతురాజ్ గైక్వాడ్‌ను ఓపెనర్‌గా ఆడించాల్సి ఉంటుంది. ఆ సాహసం గంభీర్ చేయకపోవచ్చు. ఇప్పటికే బ్యాటింగ్ ఆర్డర్‌లో చేసిన ప్రయోగాలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొలి రెండు వన్డేల్లో సుందర్ అంచనాలను అందుకోలేకపోయాడు. కేఎల్ రాహుల్ సూపర్ ఫామ్‌లో ఉండగా.. రవీంద్ర జడేజా ఫినిషర్ పాత్ర పోషించాల్సి ఉంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ సత్తా చాటాలి. రెండో వన్డేలో విఫలమైన భారత పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా , ప్రసిధ్ కృష్ణ మెరుగ్గా బౌలింగ్ చేయాలి. ఫీల్డింగ్ కూడా మెరుగుపడాలి. అప్పుడే భారత్‌కు విజయం సాధ్యమవుతుంది. బెంచ్ ప్లేయర్లు ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్, తిలక్ వర్మలకు నిరాశే ఎదురవ్వనుంది.

ఇక విశాఖపట్నంలో వన్డే ఫార్మాట్‌లో భారత జట్టు రికార్డు అద్భుతంగా ఉంది. టీమ్ ఇండియా ఈ మైదానంలో ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 7 మ్యాచ్‌లలో భారత జట్టు విజయం సాధించగా, రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్‌లో ఫలితం రాలేదు. స్టేడియం పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. ఈ పిచ్‌లో అత్యధిక స్కోర్లు భారత్ జట్టువే. డిసెంబర్ 18, 2019న భారత్ వెస్టిండీస్‌పై 5 వికెట్ల నష్టానికి 387 పరుగులు చేసింది. అదేవిధంగా, ఏప్రిల్ 5, 2005న పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు 9 వికెట్ల నష్టానికి 356 పరుగులు చేసింది. రెండు మ్యాచ్‌ల్లోనూ భారత జట్టు విజయం సాధించింది. అత్యల్ప స్కోరు రికార్డు న్యూజిలాండ్‌పై ఉంది. అక్టోబర్ 29, 2016న భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 79 పరుగులకు ఆలౌట్ అయింది. రెండో అత్యల్ప స్కోరు భారత్‌ది. మార్చి 19, 2023న ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు 117 పరుగులకు ఆలౌట్ అయింది. పరుగుల తేడాతో అతిపెద్ద విజయాన్ని భారత్ 2016లో న్యూజిలాండ్‌పై నమోదు చేసింది. భారత జట్టు 190 పరుగుల తేడాతో గెలిచింది. వికెట్ల తేడాతో అతిపెద్ద విజయం ఆస్ట్రేలియా పేరున ఉంది. ఆస్ట్రేలియా 2023లో భారత్‌ను 10 వికెట్ల తేడాతో ఓడించింది.

తుది జట్టు(అంచనా)

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్, వాషింగ్టన్ సుందర్/నితీష్ కుమార్ రెడ్డి/, కేఎల్ రాహుల్(కెప్టెన్), రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా.

# భారీ రికార్డుకు అడుగుదూరంలో రోహిత్ శర్మ



టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ భారీ రికార్డుకు అడుగుదూరంలో ఉన్నాడు. అతడు శనివారం విశాఖ వేదికగా దక్షిణాఫ్రికాతో జరగనున్న మూడో వన్డే మ్యాచ్‌లో 27 పరుగులు చేస్తే.. అంతర్జాతీయ క్రికెట్‌లో 20 వేల పరుగుల మైలురాయిని పూర్తి చేసుకుంటాడు. ఈ ఘనత సాధించిన నాలుగో భారత ప్లేయర్‌గా రికార్డులకు ఎక్కుతాడు.ఇప్పటివరకూ భారత్ తరపున సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, రాహుల్ ద్రవిడ్‌లు మాత్రమే అంతర్జాతీయ క్రికెట్‌లో 20 వేల కంటే ఎక్కువ పరుగులు సాధించారు.రోహిత్ శర్మ ఇప్పటి వరకు 504 అంతర్జాతీయ మ్యాచ్‌లు (67 టెస్టులు, 278 వన్డేలు, 159 టీ20లు)ఆడాడు. 19,973 పరుగులు (టెస్టుల్లో 4301, వన్డేల్లో 11441, టీ20ల్లో 4231) సాధించాడు. మొత్తంగా 50 సెంచరీలు, 110 హాఫ్ సెంచరీలు అతడి ఖాతాలో ఉన్నాయి. మరోవైపు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రస్తుతానికి 1-1తో సమంగా ఉంది. రాంచీ వేదికగా జరిగిన తొలి మ్యాచ్ లో టీమిండియా విజయం సాధించగా.. రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండవ వన్డే మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గెలుపొందింది.

# కోహ్లి ముందు అతిపెద్ద రికార్డులు

భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మూడో, నిర్ణయాత్మక వన్డే మ్యాచ్ డిసెంబర్ 6 శనివారం నాడు విశాఖపట్నంలో జరగనుంది. ప్రస్తుతం సిరీస్ 1-1తో సమానంగా ఉంది. మూడో మ్యాచ్ గెలిచిన జట్టు సిరీస్ విజేతగా నిలుస్తుంది. ఈ సిరీస్‌లో విరాట్ కోహ్లీ ఇప్పటివరకు అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను రెండు మ్యాచ్‌ల్లో సెంచరీలు సాధిస్తూ 118.50 సగటుతో 237 పరుగులు చేశాడు. ఇప్పటివరకు అతను సిరీస్‌లో అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. మూడో వన్డేలో విరాట్ కోహ్లీ తన పేరు మీద సాధించగలిగే 3 రికార్డులు ఉన్నాయి. వాటిని కూడా బ్రేక్ చేసి సరికొత్త చరిత్ర సృష్టిస్తాడని అభిమానులు ఎదురు చూస్తున్నారు. అందుకే ఆయన కోసం భారీ స్థాయిలో టికెట్లు సేల్ అయ్యాయి. విరాట్ కోహ్లీ, దక్షిణాఫ్రికాపై వన్డే మ్యాచ్‌ల్లో ఇప్పటికే సెంచరీల హ్యాట్రిక్ సాధించాడు. ప్రస్తుత సిరీస్‌లోని రెండు మ్యాచ్‌లలో అతను వరుసగా 135, 102 పరుగులు చేశాడు. ఇంతకుముందు 2023 వన్డే ప్రపంచ కప్‌లో కూడా దక్షిణాఫ్రికాపై సెంచరీ సాధించాడు. ఇప్పుడు మూడో వన్డే మ్యాచ్‌లో కూడా సెంచరీ సాధిస్తే, విరాట్ వన్డే క్రికెట్‌లో దక్షిణాఫ్రికాపై వరుసగా 4 ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు సాధించిన తొలి క్రికెటర్ అవుతాడు.విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 555 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 27910 పరుగులు చేశాడు. అత్యధిక పరుగులు చేసిన వారిలో అతను మూడో స్థానంలో ఉన్నాడు. రెండో స్థానంలో ఉన్న కుమార సంగక్కరను అధిగమించడానికి అతను 107 పరుగులు చేయాలి. సంగక్కర 28016 పరుగులు చేశాడు. విరాట్ మూడో వన్డేలో మరో 107 పరుగులు చేస్తే, అతను అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాట్స్‌మన్ అవుతాడు.రెండు మ్యాచ్‌లలో విరాట్ కోహ్లీ ఆడిన విధానంతో విశాఖ వన్డేపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మీడియా అండ్ ఆపరేషన్స్ బృందం నుంచి వై వెంకటేష్ ఇంగ్లీష్ ఛానల్స్‌తో మాట్లాడుతూ ఇలా పేర్కొన్నాడు: "మొదటి దశ టిక్కెట్లు నవంబర్ 28న అమ్మకానికి వచ్చాయి. స్పందన అంతా లేదు. కానీ రెండో దశ టిక్కెట్లు అమ్మకానికి ఒక రోజు ముందు, కోహ్లీ రాంచీలో ఆ సెంచరీ చేశాడు. దీంతో అంతా మారిపోయింది." "అతనికి ఇక్కడ అద్భుతమైన రికార్డు ఉందని మనందరికీ తెలుసు... కాబట్టి రెండో మూడో దశ టిక్కెట్లు ఆన్‌లైన్‌లోకి వచ్చినప్పుడు, అవి నిమిషాల్లోనే అమ్ముడయ్యాయి." అని ఆయన చెప్పారు. రాంచీలో సెంచరీ తర్వాత, విరాట్ కోహ్లీ రాయ్‌పూర్‌లో భారతదేశం- దక్షిణాఫ్రికా మధ్య జరిగిన రెండవ వన్డే మ్యాచ్‌లో మరో సెంచరీ సాధించాడు. ఆ రోజు రుతురాజ్ గైక్వాడ్ కూడా ఫార్మాట్‌లో తన తొలి అంతర్జాతీయ సెంచరీని



# కోహ్లీ, రోహిత్‌తో పెట్టుకోవద్దు



### గంభీర్‌ను హెచ్చరించిన మాజీ కోచ్ రవిశాస్త్రి

టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలతో పెట్టుకోవద్దని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను మాజీ కోచ్ రవిశాస్త్రి హెచ్చరించాడు. వ్యక్తిగత అజెండాతో వారిని ఇబ్బంది పెట్టడమంటే కొరివితో తల గోక్కోవడమేనని తెలిపాడు. వాళ్లకు చిర్రెత్తుకొస్తే అందరూ దెబ్బతింటారని వార్నింగ్ ఇచ్చాడు. టీ20, టెస్ట్ ఫార్మాట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ, రోహిత్ శర్మ కేవలం వన్డే ఫార్మాట్‌లోనే ఆడుతున్నారు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నారు.ప్రస్తుతం ఈ ఇద్దరూ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. కానీ మరో రెండేళ్ల వరకు జట్టులో కొనసాగుతారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో రోహిత్, కోహ్లీకి పడటం లేదనే వార్తలు కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రవిశాస్త్రి మాట్లాడుతూ.. గంభీర్‌ను హెచ్చరించాడు.'ఆటలో కోహ్లీ, రోహిత్ తాతలు. వైట్‌బాల్ ఫార్మాట్ దిగ్గజాలు. వాళ్లను అనవసరంగా కెలకొద్దు. వాళ్లకు చిర్రెత్తుకొచ్చిందంటే అందరూ దెబ్బతింటారు. అనుభవాన్ని అంగట్లో కొనుక్కోలేం. ఒకరు ఛేజింగ్ కింగ్ అయితే.. మరొకరు మూడు వన్డే డబుల్ సెంచరీలు సాధించాడు.'అని రవిశాస్త్రి చెప్పుకొచ్చాడు. టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌పై విమర్శలు గుప్పించాడు. వారి పేర్లను నేరుగా ప్రస్తావించకుండా పరోక్ష వ్యాఖ్యలు చేశాడు. కెరీర్‌లో పెద్దగా సాధించని వ్యక్తులు రోహిత్, కోహ్లీ భవిష్యత్తును నిర్ణయిస్తుండటం దురదృష్టకరమని భజ్జీ అభిప్రాయపడ్డాడు. 'ఏం సాధించని కొందరు ఆటగాళ్ల కెరీర్‌లను శాసిస్తుంటారు. నా విషయంలోనూ ఇలా జరిగింది. నా సహచరుల్లో చాలా మందికి ఇలా జరిగింది. చాలా దురదృష్టకరం. దీని గురించి ఎప్పుడూ ఎవరం మాట్లాడం. చర్చించం. విరాట్ కోహ్లీ లాంటి ఆటగాడు మెరుగైన ప్రదర్శన చేస్తుంటే చాలా సంతోషంగా ఉంది. రోహిత్ శర్మ కూడా గొప్పగా ఆడుతున్నాడు. వాళ్లిద్దరూ పరుగులు చేస్తున్నారు. కెరీర్‌లో ఏ ఘనతలు అందుకొని వ్యక్తులు రోహిత్, కోహ్లీ భవిష్యత్తును నిర్ణయిస్తుండటం దురదృష్టకరం.'అని హర్భజన్ సింగ్



# రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం

ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఆసీస్ బ్యాటర్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ 73 ఓవర్లలో 6 వికెట్లకు 378 పరుగులు చేసింది. జేక్ వెదరాల్డ్(78 బంతుల్లో 12 ఫోర్లు, సిక్స్‌తో 72), మార్నస్ లబుషేన్(78 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 65), స్టీవ్ స్మిత్(85 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించాడు.ట్రావిస్ హెడ్(43 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 33), కామెరూన్ గ్రీన్(57 బంతుల్లో 7 ఫోర్లతో 45) మరోసారి దూకుడుగా ఆడాడు. అలెక్స్ క్యారీ(45 బంతుల్లో 5 ఫోర్లతో 46 బ్యాటింగ్)తో పాటు మైఖేల్ నేజర్(15 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్(3/113) మూడు వికెట్లు తీయగా.. బెన్ స్టోక్స్(2/93) రెండు వికెట్లు పడగొట్టాడు.జోఫ్రా ఆర్చర్ ఒక వికెట్ తీసాడు. ప్రస్తుతం ఆసీస్ 44 పరుగుల ఆధిక్యంలో ఉంది. వన్డే తరహా బ్యాటింగ్‌తో ఆసీస్ దూకుడుగా ఆడింది. 5.17 రన్‌రేట్‌తో వేగంగా పరుగులు రాబట్టింది. మూడో రోజు ఆటలో తొలి సెషన్ మొత్తం ఆడినా ఆసీస్ ఆధిక్యం 150 పరుగులకు చేరుతుంది. అప్పుడు మ్యాచ్‌పై పట్టు చిక్కుతుంది. తొలి టెస్ట్‌లో ఆసీస్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అంతకుముందు 325/9 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 334 పరుగులు చేసింది.




# ఇన్వెస్టర్ల సంపదను డబుల్ చేసిన మ్యూచువల్ ఫండ్లు ఇవే..

మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ వారి సంఖ్య ఏటా పెరుగుతోందని చెప్పొచ్చు. గత నెలలో ఏకంగా రూ. 26,866 కోట్ల మేర పెట్టుబడులు రావడం విశేషం. న్యూ ఫండ్ ఆఫర్, థీమ్యాటిక్ ఫండ్స్ దీంట్లో కీలక పాత్ర వహించాయి. అయితే ఇప్పుడు మ్యూచువల్ ఫండ్స్‌లో గత 3 సంవత్సరాల వ్యవధిలో ఇన్వెస్టర్ల సంపదను రెట్టింపు చేసిన స్కీమ్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఈక్విటీ మార్కెట్లలో దేశీయ ఇన్వెస్టర్ల పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతోంది. పెట్టుబడిదారుల్లో ఆసక్తి పెరుగుతున్న క్రమంలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు ప్రతి ఏటా పెరుగుతున్నాయి. గత నెలలో రూ. 26,866 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. జనవరి వచ్చిన రూ. 21 వేల కోట్లతో పోలిస్తే ఫిబ్రవరిలో 23 శాతం పెరిగాయి. ఇక మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ ఫిబ్రవరి చివరి నాటికి రూ. 54,54,214.13 కోట్లకు పెరిగింది. ముఖ్యంగా సిప్ ద్వారా వస్తున్న పెట్టుబడులే పెరిగాయి. కొత్త సిప్ అకౌంట్లు గత నెలలో 49,79,431 ప్రారంభం కావడం విశేషం. మ్యూచువల్ ఫండ్లతో బంపర్ రిటర్న్స్ వస్తాయని తెలిసిందే. ఇక్కడ కాంపౌండ్ ఇంట్రెస్ట్ కీలక పాత్ర పోషిస్తుంటుంది. వడ్డీపై వడ్డీ రావడంతో ఏటా రాబడి పెరుగుతూనే ఉంటుంది. స్టాక్ మార్కెట్లతో పోలిస్తే ఇక్కడ రిస్క్ కాస్త తక్కువ ఉంటుందని చెప్పొచ్చు. అందుకే దీంట్లో ఎక్కువగా సిప్ (క్రమానుగత పెట్టుబడులు) పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఇప్పుడు గడిచిన మూడేళ్లలో పెట్టుబడిదారుల సంపదను రెట్టింపు చేసినటువంటి ఫండ్ స్కీమ్స్ ఏమున్నాయో చూద్దాం.

క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్.. మ్యూచువల్ ఫండ్లలో క్వాంట్ స్కీమ్‌కు మంచి డిమాండ్ ఉంటుంది. ఎక్కువ రిటర్న్స్ ఇందులో వస్తుంటాయి. 3 సంవత్సరాల వ్యవధిలో క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్ 196 శాతం రిటర్న్స్ అందించింది. అంటే ఇక్కడ రూ. లక్ష పెట్టుబడి రూ. 2.95 లక్షలుగా మారింది.

క్వాంట్ మిడ్ క్యాప్ ఫండ్.. ఇది మూడేళ్ల కాలంలో 158 శాతం రిటర్న్స్ అందించగా.. రూ. లక్ష పెట్టుబడిని రూ. 2.58 లక్షలు చేసింది. క్వాంట్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ – 3 సంవత్సరాల్లో ఈ స్కీమ్ 144 శాతం రిటర్న్స్ అందించగా.. లక్ష పెట్టుబడి పెట్టిన వారికి రూ. 2.43 లక్షలొచ్చాయి.

నిప్పన్ ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్– ఇది 143 శాతం రిటర్న్స్ ఇచ్చింది. లక్ష పెట్టుబడిని మూడేళ్లలోనే రూ. 2.43 లక్షలుగా మలిచింది. స్మాల్ క్యాప్ ఫండ్ మూడేళ్లలో 138 శాతం రిటర్న్స్ ఇవ్వగా లక్షకు రూ. 2.38 లక్షలొచ్చాయి.

క్వాంట్ ఈఎల్ఎస్ఎస్ టాక్స్ సేవర్ ఫండ్ కూడా 3 సంవత్సరాల కాలంలో 134 శాతం పెరగ్గా.. లక్ష పెట్టుబడిని రూ. 2.33 లక్షలు చేసింది.

మోతీలాల్ ఓస్వాల్ మిడ్ క్యాప్ ఫండ్ 132 శాతం రిటర్న్స్ అందించగా.. లక్ష పెట్టుబడిపై రూ. 2.32 లక్షలొచ్చాయి. స్మాల్ క్యాప్ ఫండ్‌లో రూ. లక్షపై రూ. 2.26 లక్షలొచ్చాయి. అంటే ఇక్కడ 127 శాతం రిటర్న్స్ మూడేళ్లలోనే పొందారు ఇన్వెస్టర్లు. క్వాంట్ లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్– 3 సంవత్సరాల కాలంలో ఈ మ్యూచువల్ ఫండ్ స్కీమ్ 125 శాతం లాభాలు ఇవ్వగా.. రూ. లక్ష పెట్టినోళ్లకు రూ. 2.25 లక్షలు అందాయి. ఫ్రాంక్లిన్ ఇండియా స్మాలర్ కంపెనీస్ ఫండ్ 3 ఏళ్లకు 122 శాతం రిటర్న్స్ అందించగా లక్ష పెట్టుబడిని రూ. 2.21 లక్షలుగా మలిచింది.

# వారి కోసం ఎస్‌బీఐ స్పెషల్ స్కీమ్.. ఎక్కువ వడ్డీ దీంట్లోనే..

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కస్టమర్ల కోసం ఎన్నో రకాల స్కీమ్స్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తూ స్పెషల్ పథకాలు కూడా ప్రవేశపెట్టింది. వీటిల్లో అమృత్ కలశ్, సర్వోత్తమ్ ఎఫ్‌డీ, ఎస్‌బీఐ వీకేర్ వంటి స్కీమ్స్ వంటివి ఉన్నాయి. సీనియర్ సిటిజెన్ల కోసం ఉద్దేశించిన వీకేర్ పథకం గురించి ఇప్పుడు చూద్దాం. సీనియర్ సిటిజెన్ల కోసమే భారతీయ స్టేట్ బ్యాంక్ ఒక స్పెషల్ స్కీమ్ తీసుకొచ్చింది. అదే వీకేర్. సీనియర్ సిటిజెన్లకు ఈ పథకంలో భాగంగా రెగ్యులర్ డిపాజిట్లతో పోలిస్తే అధిక వడ్డీ అందిస్తుంది. 5 సంవత్సరాల నుంచి పదేళ్ల వ్యవధి డిపాజిట్లపై ప్రస్తుతం ఈ స్కీంలో ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తోంది ఎస్‌బీఐ. ఈ స్కీమ్స్‌ను పరిమిత కాలవ్యవధితో తీసుకొస్తుంటాయి. ఇందులో చేరేందుకు గడువు ముగుస్తోంది. గతంలో కస్టమర్ల డిమాండ్ నేపథ్యంలో పలుమార్లు ఈ పథకాల గడువుల్ని పొడిగించిన ఎస్బీఐ.. మరి ఇప్పుడు పొడిగిస్తుందో లేదో చెప్పడం కష్టం. ప్రస్తుతానికి అయితే 2024, మార్చి 31 వరకు మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉంది. ఈ మేరకు బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంది. ఫ్రెష్ డిపాజిట్స్ సహా రెనివల్ చేసుకునేవారికి కూడా ఈ స్కీమ్ వర్తిస్తుందని ఎస్బీఐ వెల్లడించింది. సాధారణంగా ఎస్‌బీఐ సహా ఇతర ఏ బ్యాంకులు అయినా జనరల్ సిటిజెన్లతో పోలిస్తే సీనియర్ సిటిజెన్లకు 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ ఎక్కువ అందిస్తుంటాయి. కూడా అలాగే ఆఫర్ చేస్తోంది. ఈ బ్యాంకు ఇప్పుడు సీనియర్ సిటిజెన్లకు వారం రోజుల నుంచి 10 సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై కనిష్టంగా 4 శాతం నుంచి 7.50 శాతం వరకు వడ్డీ అందిస్తోంది. అత్యధికంగా ఎస్బీఐ వీకేర్ స్పెషల్ ఎఫ్‌డీపైనే 7.50 శాతం వడ్డీ అందిస్తోంది. వీకేర్ స్పెషల్ ఎఫ్డీ టెన్యూర్ 5 నుంచి 10 ఏళ్లుగా ఉంటుంది. ఈ టెన్యూర్ డిపాజిట్‌పైనే అత్యధిక వడ్డీ అందుతోంది. దీంట్లో రూ. లక్ష జమ చేస్తే ఎంతొస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. ఉదాహరణకు ఎస్బీఐ వీకేర్ స్కీమ్‌లో ఐదేళ్ల టెన్యూర్‌కు ఇప్పుడు రూ. లక్ష డిపాజిట్




చేసినట్లయితే ప్రస్తుతం ఉన్న 7.50 శాతం వడ్డీ లెక్కన మెచ్యూరిటీకి మీ చేతికి రూ. 44,995 వడ్డీ వస్తుంది. మీ చేతికి మొత్తం రూ. 1,44,995 అందుతుంది. అదే రూ. 5 లక్షలు డిపాజిట్ చేసినట్లయితే వడ్డీతో కలిపి మీ చేతికి రూ. 7,24,974 వస్తుంది.

ఇక ఈ బ్యాంకుల గురించి చూస్తే సీనియర్ సిటిజెన్లకు 7 నుంచి 45 రోజుల డిపాజిట్లపై 4 శాతం వడ్డీ, 46 రోజుల నుంచి 179 రోజుల పై 5.25 శాతం వడ్డీ వస్తుంది. 180–210 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 6.25 శాతం వడ్డీ, 211 రోజుల నుంచి ఏడాది లోపు డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఏడాది నుంచి రెండేళ్ల డిపాజిట్లపై 7.30 శాతం, రెండేళ్ల నుంచి మూడేళ్ల డిపాజిట్లపైనా 7.50 శాతం వడ్డీ అందుతోంది. ఎస్‌బీఐ ఇతర స్పెషల్ స్కీమ్స్ విషయానికి వస్తే 400 రోజుల టెన్యూర్‌తో ఎస్‌బీఐ అమృత్ కలశ్ పథకం ఉంది. దీంట్లో రెగ్యులర్ సిటిజెన్లకు 7.10 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.60 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఈ స్కీం లాస్ట్ డేట్ కూడా 2024, మార్చి 31గానే ఉంది. ఎస్‌బీఐ గ్రీన్ డిపాజిట్లను కూడా ఆఫర్ చేస్తోంది. ఇందులో సీనియర్ సిటిజెన్లకు 1111, 1777, 2222 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై వరుసగా 7.15 శాతం, 7.15 శాతం, 7.40 శాతం వడ్డీ వస్తోంది. సీనియర్ సిటిజెన్లకు ఎస్‌బీఐ సర్వోత్తమ్ ఎఫ్‌డీ కింద ఏడాది టెన్యూర్‌పై 7.60 శాతం, రెండేళ్ల టెన్యూర్‌పై 7.90 శాతం వడ్డీ అందుతోంది.

# సిబిల్ స్కోరు లేకున్నా ఈజీగా రుణం పొందొచ్చు

భారత్‌లోని అన్ని బ్యాంకుల్లో దాదాపు అన్ని రకాల లోన్లు అందుబాటులో ఉంటాయి. హెూం లోన్, వెహికిల్ లోన్, పర్సనల్ లోన్ ఇలా ఏది కావాలన్నా సిబిల్ స్కోరు అనేది తప్పనిసరి అన్న సంగతి తెలిసిందే. అయితే సిబిల్ స్కోరు లేకుండా కూడా పర్సనల్ లోన్ పొందే అవకాశం ఉంటుందా. క్రెడిట్ స్కోరు లేకున్నా కొన్ని ప్రత్యేక అంశాల్ని పరిగణనలోకి తీసుకొని లోన్లు అందిస్తుంటాయి. అత్యవసర సమయాల్లో డబ్బు కావాలంటే పర్సనల్ లోన్లు ఉపయోగకరంగా ఉంటాయని చెప్పొచ్చు. తక్షణమే లోన్ కావాలంటే.. బ్యాంకులు మొదట చెక్ చేసేది అర్హతలు. అర్హతల విషయానికి వస్తే మొదట మంచి ఆదాయం ఉండాలి. మంచి సిబిల్ స్కోరు ఉండాలి. ఏ బ్యాంక్ అయినా లోన్ ఇచ్చే ముందు.. సదరు దరఖాస్తుదారు క్రెడిట్ హిస్టరీ (రుణ చరిత్ర) తెలుసుకుంటుంది. గతంలో మీరు తీసుకున్న లోన్ వివరాలు, గత చెల్లింపుల చరిత్ర, క్రెడిట్ కార్డుల వినియోగం ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని లోన్




ఇవ్వాలా వద్దా అని చూస్తుంటాయి. అయితే సిబిల్ స్కోరు లేకుండా లోన్ పొందొచ్చా? ఈ ఛాన్స్ ఉంది. అదెలాగో చూద్దాం.

సిబిల్ స్కోరు లేకున్నా లోన్ ఇవ్వాలంటే బ్యాంకులు రిస్క్‌గా భావిస్తాయి. అయితే కొన్ని బ్యాంకులు, ఇతర నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు మాత్రం సిబిల్ స్కోరు లేకున్నా లోన్ ఆఫర్ చేస్తుంటాయి. దీని కోసం కొన్ని ప్రత్యేక పద్ధతుల్ని అనుసరిస్తుంటాయి.ఇక్కడ మీరు లోన్ తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని.. మీ శాలరీ స్లిప్స్, బ్యాంక్ స్టేట్‌మెంట్స్‌ను బట్టి అంచనా వేసి లోన్ మంజూరు చేయొచ్చు. మీకు ఏదైనా బ్యాంకులో శాలరీ అకౌంట్ ఉంటే.. మీ ఆర్థిక లావాదేవీల కు సంబంధించి రికార్డులు, వివరాలు వాటి దగ్గరే ఉంటాయి. ఇక్కడ ప్రీఅప్రూవ్డ్ లోన్లు లభించే అవకాశం ఉంటుంది. లోన్ ప్రాసెస్ కూడా వేగంగా జరుగుతుంది. కొన్ని రుణదాతలు సంప్రదాయ క్రెడిట్ స్కోరు కాకుండా ఇతర పద్ధతుల్ని అనుసరిస్తుంటాయి. మీ డిజిటల్ బ్యాంకింగ్ హిస్టరీ కావొచ్చు లేదా మీరు యుటిలిటీ బిల్స్ పేమెంట్ చేయడం వంటివాటిని పరిశీలిస్తాయి.మీ క్రెడిట్ స్కోరుతో పని లేకుండా గ్యారంటర్ సాయంతో లోన్ పొందొచ్చు. మీరు గ్యారంటర్‌గా పెట్టుకున్న వ్యక్తి రుణ చరిత్ర బాగుంటే సరిపోతుంది. మీకు సరైన క్రెడిట్ స్కోరు లేకపోయినా.. స్థిర ఆదాయం ఉందని నిరూపించగలిగితే రుణ సంస్థలు లోన్లు ఆఫర్ చేస్తాయి. దీని కోసం బ్యాంక్ స్టేట్‌మెంట్లు, ఆదాయపు పన్ను రిటర్న్స్ వంటివి సమర్పించాలి. ప్రధానంగా మీరు ఆర్థిక



క్రమశిక్షణ కలిగి ఉన్నారా లేదా అనే విషయమే చూస్తాయి.

ఇబ్బందులివే.. క్రెడిట్ స్కోరు చెక్ చేయకుండా రుణ సంస్థలు లోన్లు ఇచ్చేముందు మీరు కొన్ని అంశాల్ని పరిశీలించాల్సి ఉంటుంది. ఇక్కడ వడ్డీ రేట్లు ఇతర వాటితో పోలిస్తే ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. క్రెడిట్ స్కోరు 750 కంటే మెరుగ్గా ఉంటే చాలా బ్యాంకుల్లో తక్కువ వడ్డీకే లోన్లు వస్తాయి. సిబిల్ స్కోరు లేని సమయంలో రుణ దాతలు.. టెన్యూర్ ఎక్కువ కాలం ఇవ్వవు. అంటే తక్కువ కాలంలో నెలవారీగా పెద్ద మొత్తంలో ఈఎంఐలు చెల్లించాల్సి వస్తుంది. ఇది ఆర్థికంగా ఇబ్బందుల్ని సృష్టించే అవకాశం ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజులు సహా ఇతర టర్మ్స్ అండ్ కండీషన్స్ పేరిట ఎక్కువ రుసుములు వసూలు చేసే రిస్క్ ఉంటుంది.

# 93 ఏళ్ల వయసులో ఐదో పెళ్లి చేసుకోనున్న బిలియనీర్..

93 ఏళ్ల వయసులో పెళ్లికి సిద్ధమై బిజినెస్‌మెన్, బిలియనీర్ అయిన రూపర్ట్ మర్డోక్ మరోసారి వార్తల్లోకి ఎక్కారు. ఇప్పటికే నలుగురిని పెళ్లి చేసుకుని వారితో విడాకులు తీసుకున్న రూపర్ట్ మర్డోక్ ఐదోసారి పెళ్లికి సిద్ధం అయ్యారు. ఇటీవలే తన ప్రియురాలు 67 ఏళ్ల ఎలీనా జుకోవాతో ఎంగేజ్‌మెంట్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది జూన్‌లో వీరిద్దరూ పెళ్లి చేసుకోనున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి.



ఫేమస్ ఆస్ట్రేలియన్–అమెరికన్ బిజినెస్‌మెన్, మీడియా టైకూన్, బిలియనీర్ రూపర్ట్ మర్డోక్ మరో పెళ్లికి సిద్ధం అయ్యారు. ఇప్పటికే 4 పెళ్లిళ్లు, 5 ఎంగేజ్‌మెంట్‌లు చేసుకున్న రూపర్ట్ మర్డోక్.. తాజాగా మరో ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. ఇప్పటికే నలుగురు భార్యలకు విడాకులు ఇచ్చిన రూపర్ట్ మర్డోక్.. 93 ఏళ్ల వయసులో ఐదో వివాదం చేసుకునేందుకు రెడీ అయ్యారు. తన స్నేహితురాలు, 67 ఏళ్ల ఎలీనీ జుకోవాను మనువాడనున్నారు. వీరికి ఇటీవలె ఎంగేజ్‌మెంట్ కూడా జరిగినట్లు అమెరికా మీడియా వెల్లడించింది. దీంతో ఈ వివాహానికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్‌గా మారాయి. కాలిఫోర్నియాలోని తన ఎస్టేట్‌లో రూపర్ట్ మర్డోక్, ఎలీనీ జుకోవాను ఈ ఏడాది జూన్‌లో వివాహం చేసుకోనున్నట్లు ఆ మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. ఇప్పటికే ఈ పెళ్లి వేడుకకు హాజరయ్యేవారికి ఆహ్వాన పత్రికలు కూడా పంపించినట్లు సమాచారం. రూపర్ట్ మర్డోక్‌కు ఇప్పటికే 4 పెళ్లిళ్లు, 5 ఎంగేజ్‌మెంట్లు అయ్యాయి. గత సంవత్సరం ఆన్ లెస్లీ స్మిత్‌తో రూపర్ట్ మర్డోక్‌కు ఎంగేజ్‌మెంట్ కాగా.. నెల రోజుల లోపే వారిద్దరూ విడిపోయారు. దీంతో వారికి పెళ్లి జరగలేదు. దీంతో ఈ ప్రస్తుతం ఆరో ఎంగేజ్‌మెంట్ కాగా.. జూన్‌లో ఐదో వివాహం జరగనుంది.

కొన్ని నెలల కిందట రూపర్ట్ మర్డోక్‌కు మాజీ భార్య విన్‌డీ డెంగ్ ఇచ్చిన ఓ పార్టీలో ఎలీనీ జుకోవా.. ఆయనకు పరిచయం అయ్యారు. అప్పటి నుంచి వీరిద్దరూ డేటింగ్‌లో ఉండగా.. తాజాగా ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. త్వరలోనే పెళ్లి కూడా చేసుకోనున్నారు. రష్యాకు చెందిన ఎలీనీ జుకోవా.. అమెరికాకు వలస వచ్చి స్థిరపడ్డారు. ఎలీనీ జుకోవాకు గతంలో మాస్కో ఆయిల్ బిలియనీర్ అయిన అలెగ్జాండర్‌తో పెళ్లి చేసుకుంది. వీరిద్దరికీ పుట్టిన కుమార్తె దాషా.. రష్యన్ ఓలిగార్క్‌ను వివాహం చేసుకోగా.. వారు తర్వాత విడాకులు తీసుకున్నారు. ఇక రూపర్ట్ మర్డోక్ విషయానికి వస్తే.. ఆయన మొట్టమొదట ఆస్ట్రేలియాకు చెందిన పాట్రిషియా బుకర్ అనే మహిళను పెళ్లి చేసుకోగా.. 1960 ల్లో వారు విడాకులు తీసుకుని దూరం అయ్యారు. ఆ తర్వాత జర్నలిస్ట్ అన్నా మరియా మన్‌ను పెళ్లి చేసుకుని విడిపోయారు. అనంతరం చైనా వ్యాపారవేత్త విన్‌డీ డెంగ్‌ను వివాహం చేసుకున్న రూపర్ట్ మర్డోక్ ఆమెకు కూడా విడాకులు ఇచ్చారు. ఆ తర్వాత అమెరికా మోడల్ జెర్రీ హాల్‌ను పెళ్లి చేసుకున్నా.. చివరికి ఆమెతో కూడా విడిపోయారు. ఇక తన రెండో భార్య జర్నలిస్ట్ అన్నా మరియా మన్ నుంచి విడిపోయిన సమయంలో రూపర్ట్ మర్డోక్ చెల్లించిన భరణం.. అత్యంత ఖరీదైన భరణాల్లో ఒకటిగా నిలిచింది. అప్పుడు 1.7 బిలియన్ డాలర్ల ఆస్తిని భరణంగా రాసి ఇచ్చినట్లు సమాచారం. 1950 ల్లో మీడియా కెరీర్‌ను ఆరంభించిన రూపర్ట్ మర్డోక్.. న్యూస్ ఆఫ్ ది వరల్డ్, ది సన్ న్యూస్ పేపర్లను ప్రారంభించారు. ఆ తర్వాత అమెరికాలో స్థిరపడి న్యూయార్క్ పోస్ట్, వాల్ స్ట్రీట్ జర్నల్ వంటి పబ్లికేషన్ సంస్థలను కొనుగోలు చేశారు. 1996 లో ఫాక్స్ న్యూస్‌ను ప్రారంభించిన రూపర్ట్ మర్డోక్.. 2013 లో న్యూస్‌కార్ప్ సంస్థను స్థాపించారు. ఇక తన కెరీర్‌లో అనేక వివాదాలు ఎదుర్కొన్న మర్డోక్.. 2011లో ఫోన్ హ్యాకింగ్ కుంభకోణం కారణంగా న్యూస్ ఆఫ్ ది వరల్డ్ పత్రికను మూసివేశారు. ఇక 2023 సెప్టెంబరులో తన వ్యాపారాలు మొత్తాన్ని కుమారులకు అప్పగించిన రూపర్ట్ మర్డోక్.. ప్రస్తుతం ఆయా సంస్థలకు గౌరవ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు.

**ఎలీనీ జుకోవాకు గతంలో మాస్కో ఆయిల్ బిలియనీర్ అయిన అలెగ్జాండర్‌తో పెళ్లి చేసుకుంది. వీరిద్దరికీ పుట్టిన కుమార్తె దాషా.. రష్యన్ ఓలిగార్క్‌ను వివాహం చేసుకోగా.. వారు తర్వాత విడాకులు తీసుకున్నారు. ఇక రూపర్ట్ మర్డోక్ విషయానికి వస్తే.. ఆయన మొట్టమొదట ఆస్ట్రేలియాకు చెందిన పాట్రిషియా బుకర్ అనే మహిళను పెళ్లి చేసుకోగా.. 1960 ల్లో వారు విడాకులు తీసుకుని దూరం అయ్యారు.**


# భారత్ అంటే అదే భయం, అదే అక్కసు.. 'జీ4 మోడల్' సాక్షిగా బుద్ధి బయటపెట్టిన పాకిస్థాన్

ఈ ప్రపంచంలో భారత్ ఎదుగుదలను జీర్ణించుకోని దేశాల జాబితా తీస్తే పాకిస్థాన్ ముందు ఉంటుంది. ఆ తర్వాతి స్థానం చైనాది అనుకోండి.. అది వేరే విషయం. ఐక్యరాజ్య సమితి సాక్షిగా.. భారత్ వ్యతిరేకతను పాకిస్థాన్ మరోసారి బయటపెట్టుకుంది. భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టాలని భారత్ సహా మిగతా దేశాలు డిమాండ్ చేస్తుండగా.. మన దేశానికి ఎక్కడ శాశ్వత సభ్యత్వం దక్కుతుందోనని పాకిస్థాన్ తెగ గింజుకుంటోంది. ఐరాసలో పాక్ రాయబారి స్పందనే దీనికి నిదర్శనం. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టాలని భారత్‌తోపాటు మిగతా దేశాలు ఎప్పటి నుంచో కోరుతున్న సంగతి తెలిసిందే కదా. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐక్యరాజ్య సమితి ఏర్పాటు కాగా.. నాటి పరిస్థితులకు అనుగుణంగా భద్రతా మండలిలో ఐదు దేశాలకు శాశత్వ సభ్యత్వం కల్పించగా.. మరో పది దేశాలకు తాత్కాలిక సభ్యత్వం ఉంది. అయితే ఈ 80 ఏళ్లలో ప్రపంచం ఎంతగానో మార్పులొచ్చాయి. కొత్త ఆర్థిక శక్తులు పుట్టుకొచ్చాయి. దీంతో భద్రతా మండలిలో మార్పులు చేయాలని చాలా ఏళ్లుగా ప్రపంచ దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్యదేశాలైన అమెరికా, రష్యా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, చైనాలకు మాత్రమే వీటో అధికారం ఉంది. ఈ ఐదు దేశాల్లో ఏ ఒక్క దేశమైనా సరే తనకున్న 'వీటో' అధికారంతో కీలక తీర్మానాలకు అడ్డు తగలొచ్చు. భద్రతా మండలిని విస్తరిస్తే.. ప్రపంచంలోకెల్లా అత్యధిక జనాభా ఉన్న, ప్రపంచంలోని ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్‌కు కచ్చితంగా అందులో చోటు కల్పించాలి. ఇది ఇష్టం లేని చైనా ఏవేవో సాకులు చెబుతోంది. భారత్‌తోపాటు జపాన్, బ్రెజిల్, జర్మనీ దేశాలు జీ4 కూటమిగా ఏర్పాటై.. భద్రతా మండలిలో సంస్కరణల పట్ల స్వరం వినిపిస్తున్నాయి. ఈ నాలుగు దేశాల తరఫున తరఫున ఐక్యరాజ్య సమితిలోని భారత రాయబారి రుచిరా కాంబోజ్ 'జీ–4 మోడల్' గురించి మిగతా సభ్య దేశాలకు వివరించారు. భద్రతా మండలి సంస్కరణపై ప్రభుత్వాల మధ్య చర్చ (ఇంటర్‌గవర్నమెంటల్ నెగోషియేషన్స్ ఆన్ సెక్యూరిటీ కౌన్సిల్ రీఫార్మ్స్ – ఐజీఎన్)ల్లో పాల్గొన్న సందర్భంగా రుచిరా జీ–4 మోడల్



గురించి ప్రసంగించారు.

1945 నాటి భౌగోళిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా భద్రతా మండలి ఏర్పాటైందని.. అప్పటితో పోలిస్తే ప్రపంచంలో ఎన్నో మార్పులొచ్చాయని భారత్ స్పష్టం చేసింది. దీంతో భద్రతా మండలిని విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపింది. ప్రస్తుతం భద్రతా మండలిలో 15 దేశాలకు సభ్యత్వం ఉండగా.. దీన్ని 25–26కు పెంచాలని సూచించింది. కొత్తగా ఆరు దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించాలని.. ప్రస్తుతమున్న పది దేశాలకు అదనంగా మరో 4 లేదా 5 దేశాలకు తాత్కాలిక సభ్యత్వం కల్పించాలని భారత్ డిమాండ్ చేసింది. ఆఫ్రికా, ఆసియా నుంచి రెండు దేశాలు చొప్పున, లాటిన్ అమెరికా అండ్ కరేబియన్ దేశాల నుంచి ఒక దేశానికి, పశ్చిమ యూరప్ ఇతర ప్రాంతాల నుంచి మరో దేశానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలని భారత్ ప్రతిపాదించింది. అయితే ఏ దేశానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలనే విషయాన్ని మాత్రం జీ4 మోడల్ చెప్పడం లేదని భారత రాయబారి రుచిరా తెలిపారు. కొత్తగా శాశ్వత సభ్యత్వం పొందే దేశాలకు ఇప్పటి శాశ్వత సభ్యదేశాల్లాగే అన్ని హక్కులు, బాధ్యతలు ఉంటాయని.. అయితే వీటో విషయంలో సమీక్షించి ఓ నిర్ణయం తీసుకునే వరకు కొత్తగా సభ్యత్వం పొందే దేశాలు వీటోను ఉపయోగించవని జీ–4 మోడల్ పేర్కొంది. అంతే కాదు చైనా తనకున్న వీటో అధికారంతో సంస్కరణలకు అడ్డు తగిలే అవకాశం ఉండటంతో.. మండలి సంస్కరణల విషయంలో వీటో చేయడానికి అనుమతించొద్దని కూడా సూచించింది. వచ్చే ఏడాది ఐరాస 80వ వార్షికోత్సవం ఉన్న నేపథ్యంలో భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టడానికి ఇదే మంచి సమయమని.. ప్రపంచ దేశఆలు, భావితరాలు ఇంకెంతో కాలం ఎదురు చూడలేవని కాంబోజ్ స్పష్టం చేశారు. చారిత్రకంగా జరిగిన అన్యాయాలు మరింత పెరుగుతున్న నేపథ్యంలో.. వాటిని సరిచేయా ల్సిన అవసరం ఉందన్నారు. భారత్ ప్రతిపాదించిన జీ–4 మోడల్‌ను ఫ్రాన్స్ స్వాగతించగా.. అమెరికా సైతం సుముఖత వ్యక్తం చేసింది. భారత్ జీ–4 మోడల్‌ను ప్రజెంట్ చేయగానే.. పాకిస్థాన్ దాన్ని వ్యతిరేకించింది. భారత్‌కు శాశ్వత సభ్యత్వం దక్కడం ఏమాత్రం ఇష్టం లేని పాకిస్థాన్ మరోసారి తన బుద్ధిని బయటపెట్టుకుంది. జీ–4 మోడల్ అప్రజాస్వామికమని, దానికి జవాబుదారీతనం లేనిదని, అసమానతలను పెంచేలా ఉందని దాని వల్ల నష్టం తప్పితే లాభం లేదని ఐరాసలోని పాకిస్థాన్ రాయబారి మునీర్ అక్రమ్ ఆరోపించారు. భద్రతా మండలిలో మార్పులకు తాము వ్యతిరేకమని పాకిస్థాన్ తెలిపింది. భద్రతా మండలిలో మార్పులు చేయాలంటున్న జీ–4 దేశాల ప్రతిపాదన వెనుక ఆంతర్యం ఏంటని మునీర్ ప్రశ్నించారు. జీ–4 మోడల్ ప్రపంచాన్ని వ్యతిరేక దిశలో నడిపిస్తుందని.. కొత్తగా ఆరు దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించి.. 5 దేశాలకు మాత్రమే తాత్కాలిక సభ్యత్వం కల్పిస్తే.. శాశ్వత, తాత్కాలిక సభ్య దేశాల మధ్య నిష్పత్తి సగానికి తగ్గుతుందని.. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం పొందలేని మిగతా 182 దేశాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాలు తగ్గుతాయని పాకిస్థాన్ రాయబారి చెప్పారు. ఇప్పుడున్న తాత్కాలిక సభ్య దేశాల సంఖ్యను పది నుంచి 15–16కి పెంచితే ప్రపంచ దేశాల ప్రాతినిధ్యం ఎలా తగ్గుతుందో ఆ పాకిస్థాన్ రాయబారికే తెలియాలి. పాకిస్థాన్ ఉద్దేశం మంచిదే అయితే.. తాత్కాలిక సభ్య దేశాల సంఖ్యను ఇంకా పెంచాలనే సూచన చేయాలని తప్పితే.. జీ–4 మోడల్‌నే తప్పుబట్టడం అనేది.. భారత్ పట్ల ఆ దేశానికి ఉన్న భయాన్ని బయటపెట్టేలా ఉంది తప్పితే మరొకటి కాదు.





## మనశంకరవరప్రసాద్ నుంచి
# మరో పాట

8న విడుదలకు చిత్రబృందం సన్నాహాలు

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'మన శంకరవర ప్రసాద్' చిత్రం నుంచి తాజాగా రెండో పాట విడుదల తేదీ ఖరారైంది. ఇప్పటికే విడుదలైన మొదటి పాట 'మీసాల పిల్ల' భారీ విజయాన్ని సాధించి ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న నేపథ్యంలో చిత్ర బృందం తదుపరి పాట అప్‌డేట్‌తో అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. 'శశిరేఖ' అనే పేరుతో రాబోతున్న ఈ రెండో పాట డిసెంబర్ 8న విడుదల కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ పాటకు సంబంధించిన ప్రోమో డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తుండగా.. మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేశ్, నయనతార, కేథరిన్ థ్రెసా వంటి అగ్ర తారలు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, వి. హరికృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.






# బాహుబలి కోసం జపాన్‌కు ప్రభాస్

## స్పిరిట్ షూట్‌కు తాత్కాలిక బ్రేక్


గ్లోబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడు. ముందుగా ప్రకటించిన ప్రకారం జపాన్‌లో బాహుబలి : ది ఎపిక్ స్పెషల్ ప్రీమియర్‌కు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభాస్ గురువారం జపాన్‌కు వెళ్లాడు. ఈవెంట్‌కు బాహుబలి ఫ్రాంచైజీ నిర్మాత శోభు యార్లగడ్డ కూడా హాజరు కానున్నారు. బాహుబలి : ది ఎపిక్ జపాన్‌లో డిసెంబర్ 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మేరకు మేకర్స్ డిసెంబర్ 5, 6వ తేదీల్లో స్పెషల్ ప్రీమియర్స్ ఏర్పాటు చేశారు. ప్రభాస్ కల్కి 2898 ఏడీ ప్రమోషన్స్ టైంలో జపాన్‌లో తాను కలవలేకపోయిన అభిమానులను కలుస్తానని హామీనిచ్చాడని తెలిసిందే. వారికిచ్చిన మాట ప్రకారం జపాన్‌లో అభిమానులతో చిట్‌చాట్ చేయనున్నాడు. ఇదిలా ఉంటే యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇప్పటికే షూటింగ్ మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ప్రభాస్, తృప్తి డిమ్రిపై వచ్చే కొన్ని సన్నివేశాలను కూడా ఇటీవలే షూట్ చేశారు. షూటింగ్ నుంచి చిన్న బ్రేక్ తీసుకున్న ప్రభాస్ జపాన్ టూర్ అయిపోగానే మళ్లీ స్పిరిట్ షూట్‌తో బిజీగా కానున్నాడు. టాలీవుడ్ డైరెక్టర్ మారుతి-ప్రభాస్ కాంబోలో రాజాసాబ్ వస్తుందని తెలిసిందే. హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా లాంచ్ చేసిన పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్స్‌కు మంచి స్పందన వస్తోంది.

## ఉదయ్‌పూర్‌లో రష్మిక-విజయ్‌ల
# డెస్టినేషన్ వెడ్డింగ్



పెళ్లి ఎప్పుడో ఇప్పుడే చెప్పలేనన్న క్యూట్ రష్మిక టాలీవుడ్ క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ -రష్మిక మందన్న వివాహంపై గత కొన్ని రోజులుగ వాడి వేడి చర్చ నడుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాజస్థాన్‌లోని ఉదయపూర్ ప్యాలెస్‌లో వీరి పెళ్లి జరగనుందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవలే రష్మిక అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించిందన్న సమాచారం బయటకు రావడంతో ఈ రూమర్స్ మరింత వేగం పుంజుకున్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ వార్తలపై ఇద్దరు నటుల తరఫున ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో రష్మిక తన వివాహ వార్తలపై మొదటిసారి స్పందించింది. రూమర్స్‌ను ఖండించలేనని, ప్రస్తుతం మాత్రం ఏ విషయాన్నీ ధ్రువీకరించలేనని చెప్పింది. తన పెళ్లి గురించి ఎప్పుడు మాట్లాడాలో, వివరాలు ఎప్పుడు షేర్ చేసుకోవాలో అనే విషయం తనకే తెలుసని, సరైన సమయానికి అందరితో పంచుకుంటానని రష్మిక స్పష్టం చేసింది. ఇప్పుడే ఏ వివరాలూ చెప్పలేనని రష్మిక చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విజయ్?రష్మికలు ఇప్పటి వరకు ఎంగేజ్మెంట్ ఫోటో కాని, అధికారిక అనౌన్స్‌మెంట్ చేయకపోవడంతో, ఇద్దరూ ప్రత్యేకంగా ఏదో ప్లాన్ చేస్తున్నారన్న చర్చ నడుస్తోంది. ఎప్పుడు అధికారిక సమాచారం వస్తుందోనని నెటిజన్స్ ఆసక్తిగా చూస్తున్నారు. గీత గోవిందంతో హిట్ కాంబినేషన్‌గా నిలిచిన విజయ్-రష్మిక, ఆ తర్వాత డియర్ కామ్రేడ్‌లో కూడా అదే కెమిస్ట్రీని కొనసాగించారు. ప్రస్తుతం రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో మరో సినిమాకు జోడీగా నటించనున్నట్టు వార్తలు వస్తున్నాయి., రీల్ లైఫ్ కపుల్‌గా ప్రారంభమైన వారి బంధం ఇప్పుడు రియల్ లైఫ్ వరకూ వెళ్తోందన్న ఊహాగానాలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. మరి దీనిపై ఎప్పుడు క్లారిటీ ఇస్తారనేది చూడాలి. ఇక రష్మిక కెరియర్ ఇప్పుడు ఫుల్ స్వింగ్‌లో ఉంది. తెలుగు, తమిళం, హిందీ భాషలలో సినిమాలు చేస్తూ సూపర్ హిట్స్ అందుకుంటుంది. నేషనల్ క్రష్ కాస్త ఇప్పుడు వరల్డ్ క్రష్‌గా మారుతుంది.

# ఇళయారాజాతో 50 లక్షలతో మైత్రీ




మైత్రీ మూవీ మేకర్స్ సినిమాలలో ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా పాటల వినియోగానికి సంబంధించి కొన్నిరోజులుగా వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వివాదం ఎట్టకేలకు పరిష్కారమైనట్లు తెలుస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ.. తమ సినిమాలైన 'డ్యూడ్' మరియు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రాలలో ఇళయరాజా పాటలను ఉపయోగించినందుకు గాను, ఆయనకు రూ.50 లక్షలు చెల్లించడానికి అంగీకరించినట్లు సమాచారం. ఈ చెల్లింపుతో ఆయా సినిమాల్లో ఇళయరాజా సంగీతాన్ని ఉపయోగించడానికి మైత్రీ మూవీస్ సంస్థకు అధికారిక హక్కులు లభించినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై మైత్రీ మూవీ మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ప్రముఖ నిర్మాత శరవణన్ మృతి

## నివాళి అర్పించిన పలువురు ప్రముఖులు


ప్రముఖ కోలీవుడ్ నిర్మాత, ఏవీఎం నిర్మాణ సంస్థ అధినేత ఏవీఎం శరవణన్ (85) కన్నుమూశారు.



చెన్నైలోని ఆయన నివాసంలో గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. తమిళ్, తెలుగు, మలయాళం, హిందీ భాషల్లో శరవణన్ పలు హిట్ చిత్రాలను నిర్మించి గుర్తింపుతెచ్చుకున్నారు. ఏవీఎం బ్యానర్‌పై మొత్తం 300 సినిమాలకు పైగా నిర్మించారు. తెలుగులో 'సంసారం ఒక చదరంగం', 'ఆ ఒక్కటీ అడక్కు', 'మెరుపు కలలు', 'జెమిని', 'శివాజీ' వంటి సినిమాలను అందించారు. శరవణన్ మృతితో చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖులు ఆయనకు నివాళు లర్పిస్తున్నారు. ఏవీఎం నిర్మాణ సంస్థ అధినేత శరవణన్ భౌతిక కాయానికి నివాళులర్పిస్తూ నటుడు సూర్య భావోద్వేగానికి గురయ్యారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కంటతడి పెట్టుకున్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్, రజనీకాంత్, సూర్య తండ్రి శివకుమార్ తదితరులు నిర్మాత భౌతిక కాయానికి నివాళులర్పించారు. సూర్య నటించిన 'పెరళగన్' (సుందరాంగుడు), 'వీడొక్కడే' తదితర చిత్రాలు ఏవీఎం ప్రొడక్షన్స్‌లోనే తెరకెక్కాయి. శరవణన్ మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు. శరవణన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తాను చిన్న వయసులో.. శరవణన్‌ను కలిశానని, ఏవీఎం స్టూడియోస్‌లో ఎన్నో పాఠాలు నేర్చుకున్నానని విశాల్ గుర్తుచేసుకున్నారు.

# నేను సానుభూతి కోరుకోవడం లేదు

## రాజ్ నిడిమోరు మాజీ భార్య శ్యామాలి



తాను ఎవరి సానుభూతి కోసం పాకులాడటం లేదని దర్శకుడు రాజ్ నిడిమోరు మాజీ భార్య శ్యామాలి ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. తాను ఎవరికీ ఇంటర్వ్యూలు ఇవ్వనని పేర్కొన్నారు. తన నుంచి బ్రేకింగ్ న్యూస్‌లు, ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలు ఆశించవద్దని అన్నారు. సమంత - రాజ్ నిడిమోరు వివాహం చేసుకున్న తర్వాత అందరూ తనపై జాలి చూపిస్తున్నారని.. కానీ, తాను ఏ విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. నాపై ప్రేమాభిమానాలు చూపుతున్న అందరికీ కృతజ్ఞతలు. మీ అందరి ఆశీర్వాదాలు నాకు అందుతున్నాయి. కానీ, నేను ప్రస్తుతం ఎలాంటి విషయాల గురించి పట్టించుకునే పరిస్థితుల్లో లేను. ఎందుకంటే మా గురువు క్యాన్సర్ బారిన పడినట్లు ఇటీవల తెలిసింది. నేను ఆయన కోసం ప్రార్థిస్తున్నాను. నాకు ఎలాంటి పీఆర్ టీమ్ లేదు. నా సోషల్ మీడియా ఖాతాలను నేనే నిర్వహిస్తాను. నేను మా గురువు గురించి ఆలోచిస్తూ నిద్ర లేని రాత్రులు గడుపుతున్నా. ఆ కారణంగా మీ అందరికీ స్పందించలేను. నా బాధను అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. నా నుంచి ఎలాంటి బ్రేకింగ్ న్యూస్‌లు ఆశించకండి. మీడియా వారు నాపై సానుభూతి చూపాల్సిన అవసరం లేదు. అందరూ సంతోషంగా ఉండాలని నేనెప్పుడూ కోరుకుంటాను' అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.



# చిత్రపరిశ్రమలో ఒడుదొడుకులు సహజం

నటి రకుల్ ప్రీత్ సింగ్ వ్యాఖ్య

చిత్రపరిశ్రమలో ఒడుదొడుకులు సహజమని నటి రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు. సినిమా అన్నాక విజయాలు, అపజయాలు..నష్టాలు, లాభాలు కూడా సహజమని అన్నారు. తన భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ ఇటీవల వచ్చిన వార్తలపై ఆమె స్పందించారు. కంపెనీ మూసివేశారనే వార్తలను ఖండించారు. ఆ సమయంలో మీడియాలో వచ్చిన రూమర్స్ గురించి ప్రస్తావించారు. క్లిక్స్ కోసం ఏమైనా రాసే సంస్కృతికి అలవాటు పడ్డారు. వాస్తవానికి, ఆ వార్తలకు చాలా వ్యత్యాసం ఉంటుంది. నాకు నిజానిజాలు అన్నీ తెలుసు కాబట్టి నేను వాటిని పట్టించుకోలేదు. పరిశ్రమలో భాగమైనప్పుడు కొన్ని విషయాల గురించి మౌనంగా ఉండడమే మంచిది. సమయం వచ్చేవరకూ ప్రజలకు అసలు నిజమేమిటనేది తెలియదు. జాకీ భగ్నానీపై వార్తలు వచ్చినప్పుడు అతడు ఎన్ని సవాళ్లు ఎదుర్కొన్నాడో నేను దగ్గర నుంచి చూశాను. కంపెనీ మూసేశారని రాశారు. అతడు నిర్మాతగా వ్యవహరించిన మూడు సినిమాలు ఆదరణ సొంతం చేసుకోలేదన్నమాట వాస్తవమే. కానీ, కంపెనీ మూసివేయలేదు. ఆర్థికంగా చాలా నష్టపోయాం. ఇండస్ట్రీలోని ప్రతి నిర్మాతకు అలా జరుగుతుంది. ఒకనొక సమయంలో అమితాబ్‌బచ్చన్‌కు కూడా ఇలానే జరిగింది. ఎదుగుతున్న సమయంలో ఇదంతా ఒక దశ అని రకుల్ అన్నారు. బాలీవుడ్ నటులు అక్షయ్‌కుమార్ (ం÷ఖబరజా ఐబీపజీస), టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బడే మియా.. ఛోటే మియా'. భారీ తారాగణంతో రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో ఈ సినిమా నిర్మాత, రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ గతంలో వార్తలు వచ్చాయి.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.